

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



కర్నూలు | నంద్యాల

శుక్రవారం | 21 ఫిబ్రవరి 2025 | పేజీలు 8


### శ్రీశైలం మల్లన్నకు ద్వారకా తిరుమల దేవస్థానం

# పట్టువస్త్రాల సమర్పణ

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానం, ద్వారకా తిరుమల తరపున శ్రీశైల మల్లన్నకు పట్టువస్త్రాలను సమర్పించారు.ఆ దేవస్థానం కార్యనిర్వహణాధికారి కె.సత్యనారాయణమూర్తి ఈ పట్టువస్త్రాలను సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆ దేవస్థానం సహాయ కార్యనిర్వహణాధికారి పి. నటరాజారావు,అర్చకులు భాను, వేదపండితులు,

మిగతా 5లో



పట్టు వస్త్రాలను స్వామి అమ్మవార్లకు సమర్పించేందుకు తీసుకెళ్లుతున్న ఆలయ ఈఓ,

# ఆదమరిస్తే ఇక కాలువలోకే ..



ప్రహరీ లేక ప్రమాదకర మలుపు మారిన గాజులదిన్నె ప్రాజెక్టు కుడికాలువ కల్వర్టు

**గోనెగండ్ల,మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని గాజులదిన్నె ప్రాజెక్టు కుడి కాలువ మలుపు దగ్గర ఉన్న కల్వర్టులు ప్రమాదకరంగా మారింది. కాంట్రాక్టర్ లు ముందు చూపు లేకుండా కాలువ గట్లకు ఉన్న ప్రహరీని తొలగించి దాదాపు మూడుళ్లు అవుతుంది. దీంతో వాహనాల రాక పోకలకు ఇబ్బంది గా మరిందని ప్రయాణికులు వాపోతున్నారు. కాంట్రాక్టర్, అధికారులు ముందు జాగ్రత్తలు తీసుకోకుండా కాలువ గట్లకు ఉన్న రాతి కట్టడాన్ని ఎందుకు తొలగించారని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. దీంతో కల్వర్టు దగ్గర మలుపు ప్రమాదాన్ని సూచించే

మిగతా 5లో

### ఏపిపిఎస్‌సి పరీక్షల్లో

# నిమిషం ఆలస్యమైనా అనుమతి లేదు..

- పరీక్ష కేంద్రాలకు సెల్‌ఫోన్లు,ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ అనుమతి లేదు
- డిఆర్ఓ వెంకట నారాయణమ్మ



మాట్లాడుతున్న డిఆర్ఓ వెంకట నారాయణమ్మ

### భృంగి వాహనాధీశా..

# పాహిమాం..



- శ్రీశైలంలో వైభవంగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు



**శ్రీశైలం,మేజర్ న్యూస్:** మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల శోభతో శ్రీశైల క్షేత్రం ఇల కైలాసాన్ని తలపిస్తోంది. పురవీధులు భక్తులతో పోటెత్తుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రెండోరోజు గురువారం భ్రమరాంబా సమేత మల్లికార్జున స్వామి భృంగివాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు.ముందుగా భృంగి వాహనాన్ని పలు సుగంధపుష్పాలతోఅలంకరించారు. స్వామి అమ్మవారల ఉత్సవ మూర్తులను భృంగి వాహనంపై ఉంచి అలంకారమండపంలో అర్చకులు,వేదపండితులు వేద మంత్రోచ్చరణతో ప్రత్యేక పూజా హారతులిచ్చారు. అనంతరం భృంగివాహనాధీశులైన స్వామి అమ్మవారలనుగ్రామోత్సవానికి తరలించగా దేవస్థాన ఈఓ ఎం. శ్రీనివాసరావు తదితరులు నారికేళాలు సమర్పించి ఉత్సవాన్ని ప్రారంభించారు.

మిగతా 5లో



### ప్రణాళికలతో

# ఇంటర్ పరీక్షలు నిర్వహించండి

- అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి
- కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



జిలా కలెక్టర్ రంజిత్ బాషా

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్ న్యూస్ :** మార్చి 1 నుండి కర్నూలు జిల్లా వ్యాప్తంగా జరగబోయే ఇంటర్మీడియట్ పరీక్షలను ప్రణాళికలతో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రంజిత్‌భాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కర్నూలు కలెక్టరేట్ నుండి పరీక్షల నిర్వహణపై లైజన్ ఆఫీసర్లు, చీఫ్ సూపరింటెండెంట్లు, మండల ప్రత్యేక అధికారులతో కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశ్నాపత్రాల భద్రతకు ఆర్మ్డ్ గార్డ్స్ ఏర్పాటుతో పాటు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144సెక్షన్ విధించాలన్నారు.

మిగతా 2లో

### గిట్టుబాటు ధర గురించి మాట్లాడని

# కూటమి నాయకులు

- 9 నెలలు అవుతున్నా సూపర్‌సిక్స్ మామీలు నెరవేర్చడం లేదు
- రైతుల ఆవేదన చంద్రబాబుకు పట్టదా..?
- మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

**కల్లూరు, మేజర్ న్యూస్ :** రైతుల గిట్టుబాటు ధర గురించి కూటమి నాయకులు మాట్లాడడం లేదని మాజీ ఎమ్మెల్యే,నంద్యాలవైసిపి జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి మండిపడ్డారు. గురువారం ఆయన స్వగృహంలో విలేకర్లతో మాట్లాడుతూ

మిగతా 2లో



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

### ఏపీ మోడల్ పాఠశాలను

# కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



ఏపీ మోడల్ స్కూల్‌లో బియ్యం సంచులను పరిశీలిస్తున్న కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** గోస్పాడు మండల కేంద్రంలోని ఏపీ మోడల్ స్కూల్‌ను జిల్లా కలెక్టర్ రాజకుమారి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల పరిసర ప్రాంతాలతు, తరగతి గదులను శుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు.

మిగతా 2లో

# ఏపిపిఎస్‌సి పరీక్షల్లో నిమిషం ఆలస్యమైనా అనుమతి లేదు

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ఏపిపిఎస్‌సి గ్రూప్-2 పరీక్ష కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ అనుమతించబడవని డిఆర్‌ఓ వెంకట నారాయణమ్మ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఏపిపిఎస్‌సి గ్రూప్స్-2 పరీక్ష నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్‌ఓ వెంకట నారాయణమ్మ మాట్లాడుతూ ఈ నెల 23న ఏపిపిఎస్‌సి గ్రూప్-2 పరీక్షలు ఆదివారం ఉదయం 10గంటల నుంచి 12.30గంటల వరకు జరుగుతాయని, పరీక్ష కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ అనుమతించబడవన్నారు. అభ్యర్థులు ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించేది లేదన్నారు. అభ్యర్థులు ఉదయం 9.30గంటల వరకు గ్రేస్ పీరియడ్‌తో కలిపి 9.45గంటల వరకు అనుమతించనున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 5.30గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం 2.30గంటల నుండి 2.45గంటల వరకు గ్రేస్ పీరియడ్ అనుమతించనున్నట్లు తెలిపారు. హాల్ టికెట్, ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా గుర్తింపు కార్డును తీసుకురావాలన్నారు. ఏపిపిఎస్‌సి డిప్యూటీ సెక్రటరీ కుమార్ రాజు మాట్లాడుతూ ప్రతి అభ్యర్థి ప్రశ్నాపత్రం సీరిస్‌ను వ్రాసి ఓఎంఆర్ జవాబు పత్రంలో మాత్రమే బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్నుతో నిర్దేశించిన ప్రదేశములు సర్కిల్‌ను బబుల్ చేసేలా చూసుకోవాలన్నారు. ఎగ్జామినేషన్ పూర్తయిన తర్వాత ఇన్విజిలేటర్స్ జవాబు పత్రాలను జాగ్రత్తగా సీల్ చేయాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో సిసి కెమెరాలు కూడా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ డిఎస్పీ బాబు ప్రసాద్, ఏపిపిఎస్‌సి అసిస్టెంట్ సెక్రటరీ వి బాబురావు,సెక్షన్ ఆఫీసర్లు బ్రహ్మేశ్వరరావు,కె సుధాకర్ బాబు,ఏఎస్‌ఓలు కెఎస్‌ఎస్ అనిల్‌కుమార్,టి ఆంజనేయులు,ఏ యోగేష్ తదితరులు పాల్గొన్నారు.

# గిట్టుబాటు ధర గురించి మాట్లాడని కూటమి నాయకులు

(మొదటి పేజి తరువాయి)

రైతుల సమస్యల గురించి రైతులతో మాట్లాడడానికి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గుంటూరు మిర్చి యార్డుకు వెళ్లి రైతులను పరామర్శిస్తే జగన్‌కు వస్తున్న ఆదరణను టిడిపి నాయకులు తట్టుకోలేకపోతున్నారన్నారు. ప్రభుత్వం రైతులను విస్మరించి మోసం చేసిందన్నారు. వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి జడ్‌ప్లస్ సెక్యూరిటీ ఉన్నా ఈ ప్రభుత్వం ఆయనకు సెక్యూరిటీ ఇవ్వలేకపోతుందన్నారు. పరామర్శకు వెళ్లిన మాజీ సిఎం జగన్‌పై కేసు పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రజలే జగన్‌కు రక్షణగా ఉంటారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9నెలలైనా సూపర్‌సిక్స్ హామీలు నెరవేర్చలేదన్నారు. వైసిపి అధికారంలో ఉన్నప్పుడు ఆర్‌బికె ద్వారా రైతులకు గిట్టుబాటు ధర ఇచ్చి వారిని ఆదుకున్నామన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం రైతు పండించిన పంటలను కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. ప్రస్తుతం మద్యం ధరలు పెంచారని దీనిపై గత వైసిపి ప్రభుత్వంలో నాణ్యమైన మద్యం అందించడం లేదని ధరలు పెంచారని పోరాటం చేసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఇప్పుడు ఎక్కడున్నారని కాటసాని రాంభూపాల్‌రెడ్డి ప్రశ్నించారు. గతంలో వైసిపి ప్రభుత్వం ఉన్నప్పుడు మద్యం ధరల గురించి మాట్లాడిన వారు ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టడంతో మౌనం చేపట్టడం పట్ల అంతర్యం ఏమిటో అర్థం కావడం లేదన్నారు. మీరు ఎన్ని కేసులు పెట్టిన భయపడే ప్రసక్తే లేదని మాకు ప్రజలు అండగా ఉన్నారని ఆయన అన్నారు. డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుక,కార్పొరేటర్లు దండు లక్ష్మీకాంతారెడ్డి, గాజుల శ్వేతారెడ్డి,లక్ష్మిరెడ్డి, సానా శ్రీనివాసులు,ఎరుకల వెంకటేశ్వర్లు, వైసిపి నాయకులు అక్కిమి హనుమంతరెడ్డి, ఎద్దుల శివారెడ్డి, హుసేన్ అలం, మిద్దె తిరుపాల్,పెద్దన్న, ఉలిందకొండ రమణారెడ్డి,కల్లూరు మండల వైసిపి అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, బస్తిపాడు రమణారెడ్డి,సునీల్ కుమార్,సాయి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో దృష్టి లోప నివారణకే కంటి పరీక్షలు

**విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బీవీ**



విద్యార్థులకు అద్దాలు అందజేస్తున్న ఎమ్మెల్యే బీవీ

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో దృష్టి లోప నివారణకు రాష్ట్ర ప్రభుత్వం కంటి పరీక్షలు నిర్వహిస్తోందని ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వరరెడ్డి పేర్కొన్నారు. గురువారం సోగునూరు రోడ్డులోని జడ్పీ బాయ్స్ హై స్కూల్ లో విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ కంటిచూపు లోపం ఉన్న విద్యార్థులకు ఉచితంగా రాష్ట్ర వ్యాప్తంగా కంటి అద్దాలు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టడం హర్షణీయమన్నారు. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో 9882 విద్యార్థులకు కంటి పరీక్షలు చేయగా 382 మంది విద్యార్థులకు గుర్తించి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూకంటిచూపు పై జాగ్రత్త వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నిర్లక్ష్యం చేయరాద ని సూచించారు. విద్యాభివృద్ధికి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ సత్యవతి, జిల్లా అధికారిసంధ్యారెడ్డి, ఎంఈఓ మధుసూదన్ రావు, గోవిందరాజులు, టిడిపి నాయకులు రంగస్వామి గౌడ్, బందే నవాజ్, రామకృష్ణ నాయుడు, పార్టీ కౌన్సిలర్లు అమన్, ఇషాక్ తదితరులు పాల్గొన్నారు.

# చెత్తనుండి సంపదకేంద్రాల ద్వారా సంపద సృష్టించండి-డి.ఎల్.పి. ఓ. లక్ష్మీదేవి

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** చెత్త నుండి సంపద కేంద్రాల ద్వారా గ్రామ పంచాయతీకి ఆదాయం తీసుకవచ్చే విధంగా షెడ్లను వినియోగంలోకి తేవాలని డిఎల్పిఓ. లక్ష్మీదేవి అన్నారు. గురువారం మండలంలో పర్యటించిన ఆమె చెత్త నుండి సంపద కేంద్రాలను మండల విస్తరణాధికారి ఈశ్వరయ్యస్వామితో కలసి పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మండల వ్యాప్తంగా



అధికారులతో కలసి పరిశీలిస్తున్న డిఎల్పిఓ.లక్ష్మీదేవి

వున్నా షెడ్లను వాడుకలోకి తేవాలని, నిర్మాణంలో వున్నా వాటిని త్వరగా పూర్తి చేయాలనీ సూచించారు. షెడ్లను సరైన పద్ధతిలో వినియోగించడం వల్ల గ్రామ పంచాయతీకి ఆదాయం వనరుగా మారుతుందని అందుకు అధికారులు ప్రతేక చొరవ చూపాలని తెలిపారు. డిఎల్పిఓ లక్ష్మిదేవి, ఈఓఆర్డి. ఈశ్వరయ్య స్వామి, పంచాయతీ సెక్రెటరీ సునీల్ రాణి,సి. బెళగల్ సర్పంచ్ పాండు రంగన్న తదితరులు పాల్గొన్నారు.

# నాటుసారా నిర్మూళనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**కోడుమూరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ ఎం.మంజుల**

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో నాటుసారా నిర్మూళనకు నవోదయం అనే కార్యక్రమాన్ని ప్రారంభించిందని, డిసి, ఏసి ఆదేశాల మేరకు మరియు ఎక్సైజ్ సూపరిండెంట్ పర్యవేక్షణలో కోడుమూరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నాటుసారా స్థావరాలను, అమ్మకాలు జరిగే ప్రదేశాలను గుర్తించడం జరిగింది. వీటి నిర్మూళనలో భాగంగా గ్రామ, మండల స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసి వారి సహకారంతో గ్రామ సభలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించి నాటుసారా వాడకం వల్ల వచ్చే నష్టాలను వివరించడం జరుగుతుందన్నారు. దీనితో పాటు నాటుసారా తయారీకేంద్రాలపై, సారాను విక్రహించే వారిమీద దాడులు చేసి కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. కావున ప్రజలు సహకరించాలని కోడుమూరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ ఎం.మంజుల కోరారు. నాటుసారాను విక్రయించినా, సారాను తయారు చేసినా అటువంటి వారి వివరాలను 9440902575 నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.

## శ్రీశైలం మల్లన్నకు ద్వారకా తిరుమల దేవస్థానం పట్టువస్త్రాల సమర్పణ

(మొదటి పేజి తరువాయి)



సోమశేఖరశర్మ, వెంకటేశ్వర శర్మ ఈ సమర్పణ కార్యక్రమంలో పాల్గొన్నారు.కాగా ఈ సమర్పణ కార్యక్రమంలో ముందుగా ఆలయ రాజగోపురం వద్ద సంప్రదాయాన్ని అనుసరించి శ్రీశైల దేవస్థానం కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు,దేవస్థాన అధికారులు,అర్చకస్వాములు, వేదపండితులు,ద్వారకా తిరుమల దేవస్థానం అధికారులకు, అర్చకస్వాములకు స్వాగతం పలికారు.తరువాత ఆలయ రాజగోపురం వద్ద పట్టువస్త్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మేళతాళాలతో సంప్రదాయబద్ధంగా స్వామిఅమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా ద్వారక తిరుమల దేవస్థాన కార్యనిర్వహణాధికారి సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ..బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ప్రతి సంవత్సరము ద్వారకా తిరుమల దేవస్థానం తరపున సంప్రదాయ బద్ధంగా శ్రీ స్వామిఅమ్మవార్లకు పట్టు వస్త్రాలను సమర్పించడం జరుగుతోందన్నారు. బ్రహ్మోత్సవాలలో పట్టువస్త్రాలను సమర్పించడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు.

# ఆదమరిస్తే ఇక కాలువలోకే ..!

(మొదటి పేజి తరువాయి)



కృంగిపోయిన జీడీపీ కుడి కాలువ గట్టు

బోర్డులు గాని రెడియం స్టిక్కర్లు గాని లేక పోవడంతో రాత్రి పూట ప్రయాణం ప్రమాద కరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పిల్లిగుండ్ల, నెరుడుప్పల, బండగట్టు, ఎర్రబాడు, ఒంటేడుదిన్నె, గ్రామాలకు ఇదే దారి వెంట వెళ్లాల్సి ఉంది. ఈగ్రామాలకు చెందిన విద్యార్థులు ఆటోలలో ప్రతి రోజు ఇదే దారి వెంట పాఠశాలకు వెలుతుంటారు. గత మూడేళ్ల క్రితం మలుపు దగ్గర ఆటో బోల్తా పడి విద్యార్థి మృతి చెందిన సంఘటన జరిగింది. పత్తికొండకు చాల మంది ఇదే దారి వెంట వాహనాల్లో వెలుతుంటారు. ఈ రోడ్డు రద్దీగానే ఉంటుంది. జీడీపీ కట్ట ఎత్తు పెంచే కాంట్రాక్టర్ ముందు జాగ్రత్తలు పాటించకుండా జీడీపీ కుడి, ఎడమ కాలువలకు ఉన్న కల్వర్టులరాతి కట్టడాన్ని తొలగించడంతో రాత్రిపూట మల పుల దగ్గర ప్రమాదాలు జరుగుతున్నాయి. అయితే గత కొన్ని నెలల క్రితం ఎడమ కాలువ కు చెందిన కల్వర్ణ దగ్గర కొత్తగా చిన్న బ్రిడ్జిని నిర్మించారు. అయితే నిధులు విడుదల కాకపోవడంతో పనులు సగంలోనే నిలిపి వేశారు. ఎడమ కాలువ మలుపు దగ్గర తాక్కాలిక ప్రహరిని నిర్మించడం మరిచారు. ఇప్పటికై అధికారులు రాత్రిపూట ప్రమాదాలు జరగక కుండా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని అధికారులు, కాంట్రాక్టర్ స్పందించి కల్వర్టు గోడ, సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# ప్రణాళికలతో ఇంటర్ పరీక్షలు నిర్వహించండి

(మొదటి పేజి తరువాయి)

పరీక్ష కేంద్రాల సమీపంలో ఎలాంటి జిరాక్స్ సెంటర్లు మూసివేసేలా చర్యలు తీసుకోవాలని కార్మిక శాఖ డిప్యూటీ కమీషనర్‌ను ఆదేశించారు. పరీక్ష కేంద్రాలలో అన్ని వసతులను ముందుగానే ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. జిల్లావ్యాప్తంగా 7సెంటర్లను సమస్యాత్మక సెంటర్లుగా గుర్తించామని వెల్లడించారు. ఆయా సెంటర్లలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరుగకుండ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 69సెంటర్లలో పరీక్షలు కొనసాగనున్నాయి. ఇందులో మొదటి సంవత్సరానికి 45,325మంది విద్యార్థులు పరీక్షలు రాస్తుండగా రెండో సంవత్సరానికి 22,227మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారు.

# ఏపీ మోడల్ పాఠశాలను కలెక్టర్ ఆకస్మీక తనిఖీ

(మొదటి పేజి తరువాయి)

ఆర్‌ఓ ప్లాంట్‌లో లీకేజీ సమస్యను గుర్తించి మరమ్మతులు చేయించాలని కలెక్టర్ ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. పాఠశాలలోని గ్రంధాలయాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు పుస్తకాలు, కుర్చీలు, ర్యాక్‌లు వంటి లైబ్రరీ సామాగ్రి తప్ప ఎటువంటి వస్తువులు ఉంచకూడదన్నారు. పాఠశాలలో ఇంకా మిగిలిపోయిన పాఠశాల బ్యాగ్‌లను పరిశీలిస్తూ పాఠశాలకు ఎన్ని సంచులు ఇండెంట్ చేయబడ్డాయి ఎన్ని సంచులు పంపిణీ చేయబడ్డాయి తదితర వివరాలను ఇవ్వాలని కలెక్టర్ కోరారు. అటల్ టింకరింగ్ ల్యాబ్‌లో రైటింగ్ ప్యాడ్ లేకుండా కుర్చీలను ఉపయోగించే విద్యార్థులతో పరీక్ష నిర్వహించే అంశంపై నివేదిక ఇవ్వాలన్నారు. పాఠశాలలోని ల్యాబ్ గదులన్నింటికి తాళాలు వేయకుండా వాటిని క్రమం తప్పకుండా వినియోగంలోకి తీసుకుని రావాలని కలెక్టర్ సూచించారు. పాఠశాల పరిసరాల్లో చెల్లాచెదురుగా ఉన్న ఐఎఫ్‌పి బాక్స్‌లను శుభ్రం చేయడంతో పాటు ఆవరణను చక్కగా ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు.




మెనూ బోర్డును పరిశీలిస్తున్న కలెక్టర్ రాజకుమారి

# బీసీ కార్పోరేషన్ లబ్ధిదారుల ఎంపిక - ఎంపీడీవో గోపీకృష్ణ



**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం వెనుకబడిన తరగతుల, ఆర్థికంగా వెనుకబడిన అగ్రకులాల కాపు, బలిజ, వెలగ, వడ్ర కులాల వారికి ఆర్థిక భరోసా కల్పించేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల ప్రక్రియ నిర్వహించింది. వారికి నేడు మండల అభివృద్ధి కార్యాలయంలో సంబంధిత బ్యాంక్ మేనేజర్లతో లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీవో గోపీకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. స్వయం ఉపాధి కొరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న లబ్ధిదారులం దరూ ఎంపీడీవో కార్యాలయానికి దరఖాస్తుతో పాటు రేషన్ కార్డు, ఆధార్‌కార్డు, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు, విద్యార్హత పత్రాలు, బ్యాంక్ ఖాతాపుస్తకం, పథకం ఏర్పాటు చేసుకునేందుకు అవసరమైన ఇతర పత్రాలన్నింటితో పాటు పాస్‌ఫోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకొని ఉదయం 10.30 గంటలకు ఎంపీడీవో కార్యాలయానికి హాజరు కావాలని, ఈ లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమానికి సదరు బ్యాంక్ మేనేజర్లు హాజరై ఎంపిక చేయాల్సిందిగా ఎంపీడీవో కోరారు.

# కార్పోరేషన్ రుణాలకు నేడు ఇంటర్వ్యూలు - ఎంపీడీవో

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నేడు కార్పోరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులకు కార్పోరేషన్ అధికారులు, ఆయా బ్యాంక్‌ల మేనేజర్ల ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి కార్యక్రమం ప్రారంభమవు తుంది. దరఖాస్తుదారులు తప్పని సరిగా అప్లికేషన్ ఫాంతో పాటు సంబంధిత ధృవపత్రాలను తమవెంట తీసుకు రావాలని ఎంపీడీవో పత్రికా ముఖంగా తెలిపారు.

# రైతు సాధికారతే మా లక్ష్యం

**- మండల వ్యవసాయాధికారి**



**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని మండల ప్రజాప రిషత్ కార్యాలయం నందు గురువారం జరిగిన సర్వసభ్య సమావేశంలో రైతుల సాధికారతే వ్యవసాయ శాఖ లక్ష్యమని మండల వ్యవసాయాధికారి పవన్‌కుమార్ తెలిపారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ 365 రోజులు భూమి పంటలతో కప్పి ఉంచడం ద్వారా భూమి యొక్క సేంద్రీయ కర్బనం శాతం పెంచుకోవచ్చునని, ఒకే పంట బదులు పలు పంటల విధానంతో పంట వైవిధ్యం ద్వారా వివిధ పోషకాలు అందుబాటులోకి వచ్చి పంట దిగుబడి పెరుగడమే కాకా చీడ, పీడల వల్ల కలిగే నష్టాన్ని నివారించ వచ్చునని ఆయన అన్నారు. రైతులు సాగు చేయు పంటలకు సిఫారస్ చేయబడిన పంట యజమాన్య పద్ధతిలో అంతర్ పంటలుగా కంది, సజ్జలు సరిహద్దు పంటలుగా జొన్న, మొక్కజొన్న, బంతి, ఆముదం, ఆవాలు సాగు చేసి లింగాకర్షణ బుట్టలు పసుపు, తెలుపు, నీలం, జిగురు అట్టలు, పూత కషాయం వట్టివి ఉపయోగించి తక్కువ ఖర్చుతో అధిక లాబాలు పొందాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నేడు స్వయం ఉపాధి రుణాలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు

**అవుకుమేజర్,న్యూస్ :** అవుకు మండలంలో స్వయం ఉపాధి రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో శుక్రవారము ఉదయం 11గంటలకు ఇంటర్వులు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ యంగన్న తెలిపారు. ఈ ఇంటర్వులో ఆయా బ్యాంకులకు సంబంధించిన మేనేజర్లు కూడా హాజరై అభ్యర్థులను ఇంటర్వ్యు చేస్తారని అన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తప్పకుండా తమ ఒరిజినల్ ధృవపత్రాలతో హాజరు కావావలని ఆయన తెలిపారు.

# ఇసుకపల్లి ప్రత్యేక గ్రామ పంచాయతీకై డీపీవోకు వినతి



**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్:** ఆళ్ళగడ్డ నియోజకవర్గం శిరివెళ్ళ మండలం చెన్నూరు గ్రామ పంచాయతీ మజరా గ్రామమైన ఇసుకపల్లిని ప్రత్యేక గ్రామ పంచాయతీగా గుర్తించాలని డీపీవో జమివుల్లాకు గ్రామ ప్రజలు వినతిపత్రం అందజేశారు. గత కొద్ది నెలల నుంచి గ్రామ ప్రజలు ప్రత్యేక గ్రామ పంచాయతీగా చేయాలని కోరుతూ అధికారులను కలిసి వినతిపత్రం అందజేస్తున్నారు. గ్రామ స్వరాజ్య పాలన తమ గ్రామానికి కల్పించాలని కోరుతూ ఇసుకపల్లి గ్రామ ప్రజలు ప్రత్యేక తీర్మాణం చేసి అధికారులను సంప్రదిస్తున్నారు. గ్రామ పెద్ద పెద్దిరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ గ్రామంలో 380 రేషన్ కార్డులు, 1500 ఎకరాల రెవెన్యూ భూములు, 1200 మంది జనాభా, 900 మంది ఓటర్లు, 330 మంది జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలు ఉన్నారు. గ్రామ సభలో వార్డు మెంబర్లు ఏకగ్రీవ తీర్మాణంగా ప్రత్యేక పంచాయతీ ప్రకటించాలని తీర్మాణించారు. పంచాయతీ సెక్రటరీ నుంచి శిరివెళ్ళ ఎంపీడీవో శివమల్లేశ్వరప్పకు వినతిపత్రం అందజేసిన విషయం పాఠకులకు విధితమే. గురువారం నంద్యాల డీపీవో జమివుల్లాను కలిసి గ్రామం గురించి గ్రామ పెద్దలు వివరించారు. జిల్లా కలెక్టర్‌కు ప్రతిపాదనలు పంపి తమ గ్రామమైన ఇసుక పల్లిని ప్రత్యేక గ్రామ పంచాయతీగా గుర్తించాలని కోరారు.

## ఎంపీటీసీ ప్రశ్నలతో రసాభాసగా

# మండల సర్వసభ్య సమావేశం

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** రసబసాగా ఎంపీటీసీ ప్రశ్నలతో మండల సర్వసభ్య సమావేశం గురువారం ఎంపీపీ రమేష్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ప్రతి మండల సమావేశంలో సమస్యలను ప్రస్తావిస్తున్నా పరిష్కార మార్గాలను అధికారులు చూపడం లేదని ప్రజాప్రతినిదులు ఆరోపిస్తున్నారు. 14 నెలలుగా ఎంపీటీసీలకు గౌరవ వేతనం ప్రభుత్వం చెల్లించలేదని, వెంటనే చెల్లించాలని కోరారు. రైతులకు యూరియా దొరకకా వేధిస్తున్నదని, సచివాలయాల వద్ద పడిగాపులు కాయాల్సి వస్తుందని, పలుకుబడి గల రైతులకు 30 నుంచి 40 బస్తాలు ఇస్తున్నారని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు శంకర్‌నాయక్ ఆరోపించారు. ఆన్‌లైన్‌లో రైతులు యూరియా కొరకు రిజిస్ట్రేషన్ నమోదు చేస్తున్నందున రైతులకు 6 బస్తాల కంటే ఎక్కువ ఇవ్వడం లేదని వ్యవసాయాధికారి పవన్‌కుమార్ తెలిపారు. పశువైద్యాధికారి కిషోర్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఒక రేషన్ కార్డుపై 3 పశువులకు భీమా చేయవచ్చునని తెలిపారు. మండలంలో సర్వే జరుగుతుందని వేల్పనూరు గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుకు ఎంపిక చేసినట్లు తహసీల్దార్ శ్రీనివాసులు గౌడ్ తెలిపారు. పట్టణంలోని సీపీనగర్ నందు లోవోల్టేజ్ సమస్యను ప్రజలను వేధిస్తుందని, పరిష్కరించాలని విద్యుత్ ఏఈ రవీంద్రనాయక్‌ను కోరారు. వెలుగోడు ఆర్టీసీ బస్టాండ్ 40 ఏళ్ళుగా అదే దుస్థితిలో ఉందని, డ్రైవర్లు అతివేగంగా వాహనాలు నడుపుతున్నారని, పాఠశాలల వద్ద విద్యార్థులకు యాక్సిడెంట్ జరిగే ప్రమాదం ఉందని సర్పంచ్ జయ్‌పాల్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నసిరుద్దీన్ తెలిపారు. రీ పోల్ సర్వేకు ప్రజలు సహకరించాలని ఎంపీడీవో మధుసూదన్‌రెడ్డి కోరారు. ఈ సమావేశానికి తెలుగుగంగ, ఆర్‌అండ్‌బీ, మైనర్ ఇరిగేషన్, పోలీసులు, మత్స్య శాఖ అధికారులు హాజరు కాకపోవడంతో ఎంపీపీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీనివాసులు గౌడ్

# ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవు - ఏవో నాగేశ్వరరెడ్డి

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది మండలంలోని ఎరువులు, పురుగుల మందుల దుకాణాల యజమానులు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయాలు జరపాలని, అధిక ధరలకు విక్రయిస్తే శాఖా పరమైన చర్యలు తప్పవని ఏవో నాగేశ్వరరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని గాజులపల్లి కీర్తి ఫర్టిలైజర్స్ షాపును ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డీలర్లు ఎరువుల నియంత్రణ చట్టం ప్రకారమే వ్యాపారం చేయాలని, యూరియాను గరిష్ట చిల్లర ధరలు మాత్రమే విక్రయించాలని, అధిక ధరలకు విక్రయించినట్లు ఫిర్యాదులు వస్తే శాఖా పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి రైతులకు తప్పని సరిగా బిల్లులు అందజేయాలని అన్నారు. స్టాక్ రిజిస్టర్లు తప్పని సరిగా మెంటెనెన్స్ చేయాలని అన్నారు. ప్రతి రోజు ఎరువుల ధరలను బోర్డుపై రాసి రైతులకు కనిపించే విధంగా బోర్డులు పెట్టాలని అన్నారు.



పురుగుల మందు దుకాణాన్ని పరిశీలిస్తున్న ఏవో

# అవినీతి పాల్పడే మండల విద్యాధికారిపై చర్యలు తీసుకోవాలి




మాట్లాడుతున్న ఏఐఎస్‌ఎఫ్ నాయకులు థామస్

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** అవినీతికి పాల్పడే మండల విద్యాధికారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎఐఎస్‌ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు థామస్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మంత్రాలయం మండలంలో అంగన్‌వాడి కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమం జరుగుతుంది. ఒక్కొక్క కార్యకర్తకు ఖర్చు కోసం రూ.400లు చెల్లిస్తుందని, కానీ మండల విద్యాధికారి రూ.100లు మాత్రమే ఖర్చు చేసి మిగిలిన సొమ్మును తమ ఖాతాలో వేసుకుంటుందని విద్యార్థి సంఘం నాయకుల వద్ద అంగన్‌వాడి టీచర్లు వాపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఎమ్మార్సికి సంబంధించి ఖర్చు నిమిత్తం రూ.లక్షా 30వేలు మంజూరు చేసినప్పటికీ ఎమ్మార్సి ఖర్చు పెట్టకుండా వివిధ కారణాలతో కాజేస్తున్నారని ఆరోపించారు. గతంలో కూడ చాలా అవినీతి చేశాడని ఎఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవాలని పోరాటాలు చేసినప్పటికీ పై అధికారులు ఏలాంటి చర్యలు తీసుకోలేకపోవడంతో ఆయన తీరు మార్చుకోవడం లేదని ఆరోపించారు. నేను ఏం చేసిన నా పై అధికారులు చూసుకుంటారని ఆయన ధీమతో అవినీతికి పాల్పడుతున్నారన్నారు. ఉన్నతాధికారులు స్పందించి ఎంఈఓ మొహినుద్దీన్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఎఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామన్నారు.

# సీనియర్ రాజకీయ నాయకుడి పార్థివ దేహానికి ప్రముఖుల నివాళి

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** టీడీపీ సీనియర్ నాయకులు, జూపాడుబంగ్లా గ్రామానికి చెందిన సూదిరెడ్డి మోహన్‌రెడ్డి టీడీపీ సీనియర్ రాజకీయ నాయకుడు 20వ తేదీ అనారోగ్యంతో బాధపడుతూ కోలుకోలేక మృతి చెందాడు. విషయం తెలుసుకున్న టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామిలు కర్నూలులో ఆయన నివాసంలో మోహన్‌రెడ్డి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రగాఢ సంతాపం తెలిపారు. రాజకీయంలో సీనియర్ నాయకుడిగా అందరినీ కలుపుకొని అందరి మనన్నలు పొందారని, అలాంటి వ్యక్తిని కోల్పోవడం బాధాకరమైన విషయమని వారు అన్నారు. నందికోట్కూరు మున్సిపల్ చైర్మన్ సుధాకర్‌రెడ్డి కూడా నివాళులర్పించారు. మోహన్‌రెడ్డి పార్థివ దేహానికి విద్యావేత్తలు, రాజకీయ ప్రముఖులు సందర్శించి నివాళుల ర్పించి ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారితో పాటు జూపాడుబంగ్లా టీడీపీ నాయకులు నాగేశ్వరరావు, సైపుద్దీన్, బాలనారాయణగౌడ్, తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి



నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే లబ్బి స్వామి

# నూతన కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత

## ● పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, నగర కమీషనర్ రవీంద్రబాబు

**కర్నూలు నగరం, మేజర్ న్యూస్ :** నగరంలో నూతనంగా ఏర్పడిన కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి,నగరపాలక కమీషనర్ రవీంద్ర బాబులు అన్నారు. గురువారం 35వ వార్డు చింతలముని నగర్ నందు రూ. 8లక్షలతో,41వ వార్డు టీజీబీ కాలనీలో రూ. 9.50లక్షలతో, 36వ వార్డు ఎస్ఎల్వి నిలయం, వాసవి నగర్ ప్రాంతాల్లో రూ. 9.90 లక్షలతో డబ్లూబియం రహదారుల నిర్మాణానికి ఎమ్మెల్యే, కమీషనర్లు భూమి పూజ చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నగరం రోజురోజుకు విస్తరిస్తుందని నూతన కాలనీలో అధ్వాన్నంగా ఉన్న రహదారులపై వెంటనే రహదారుల నిర్మాణానికి చర్యలు తీసుకుంటా మన్నారు. కమీషన్ మాట్లాడుతూ నగరంలో మౌలిక సదుపాయాల



పనులకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే,కమీషనర్

కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రజా ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమలలో ఎస్ఈ రాజశేఖర్,ఎంఈ శేషసాయి, డిఈఈ క్రిష్ణలత,ఏఈ భాను ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# బిసి కులాల జనగణన చేపట్టాలి..!

## ● బిసి సంఘాల,కుల సంఘాల నేతలు డిమాండ్



సంఘీభావం తెలుపుతున్న బిసి సంఘాల నేతలు

**కర్నూలు కల్చరల్, మేజర్ న్యూస్ :** బిసి కులాల జనగణన చేపట్టాలని బిసి సంఘాల,కుల సంఘాల నేతలు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో బిసి కుల సంఘాల,బిసి సంఘాల జె.ఎ.సి ఆద్వర్యంలో నగరంలోని బి క్యాంపులోని బిసి భవన్ కర్నూలులో బిసి కులాల జనగణన చేపట్టాలనే డిమాండ్‌తో బిసి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి నక్కలమిట్ట శ్రీనివాసులు అధ్యక్షతన,బిసి యువజన నాయకుడు వేంపెంట రాంబాబు ఆద్వర్యంలో గురువారం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బిసిల జనాబా నిష్పత్తి ప్రకారం ఎవరి కులజనాభా ఎంతో వారికి విద్య,ఉద్యోగ,ఉపాధి,రాజకీయ రంగాల్లో వారికి అంత వాటాలు కల్పించాలని, రాష్ట్రంలో బిసి సబ్‌ప్లాన్ అమలు చేయాలని,రాష్ట్ర ప్రభుత్వం బిసిలకు విద్య,ఉద్యోగ రంగాల్లో ఏబిసిడి వర్గీకరణ చేసిన విధంగానే రాజకీయ రంగాల్లో కూడా ఏబిసిడి వర్గీకరణ చేపట్టి ఎంబిసి కులాలకు న్యాయం చేయాలని తదితర డిమాండ్ల సాధనకు కార్యచరణ రూపొందించి దశలవారిగా ఉద్యమాన్ని చేపట్టాలని ఏకగ్రీవంగా తీర్మాణించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగేశ్వర యాదవ్,జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి వెంపెంట రాంబాబు, బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్‌బాబు,సీనియర్ బిసి నాయకులు వాడాల నాగరాజు,రంగా, వైసిపి బిసి సెల్ పట్టణ అధ్యక్షులు బబ్లు,బిజెపి పార్టీ ఓబిసి సెల్ అధ్యక్షులు మురళీధర్ నాయుడు, రాయల సీమ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు వివి నాయుడు,రాయలసీమ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు రవికుమార్, బిసి యువజన సంఘం నాయకులు ధర్మన్న,నంద్యాల పార్లమెంట్ యువజన సంఘం అధ్యక్షులు లక్ష్మీనారాయణ యాదవ్,కుల సంఘాలు,బిసి మహిళా నాయకురాళ్లు భారతి,రేణుకమ్మ, రాదమ్మ,యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు అయ్యన్న యాదవ్,ఆరె కటిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కృష్ణాజిరావు,,జాతీయ మత్స్యకారుల సంఘం జిల్లా అధ్యక్షులు గ్యాస్ శ్రీనివాసులు,కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సోమేశు,బజారి, వడ్డెర సంఘం నాయకులు బాలాజీ,ఆల్ ఇండియా బిసి జేఏసి సంఘం నాయకులు హేమంత్ గౌడ్,కురువ సంగం నాయకులు నాగేష్,బెస్త సంఘం కన్వినర్ పీజీ వెంకటేష్, విద్యార్థి నాయకులు రవిరాజ్,ఆనంద్, ఈశ్వరయ్య,పవన్,దిలీప్, లక్ష్మన్న,28 కులసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# విద్యుత్ చార్జీలు పెంచడం లేదు

**కర్నూలు టౌన్, మేజర్ న్యూస్ :** విద్యుత్ చార్జీలు పెంచడం లేదని ఏపి విద్యుత్ నియంత్రణ మండలి చైర్మన్ రామ్‌సింగ్ ఠాగూర్ పేర్కొన్నారు. గురువారం తిరుపతిలో విద్యుత్ చార్జీల టారిఫ్ రేట్లను విడుదల చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వ్యవసానికి 9గంటల విద్యుత్ సరఫరా చేస్తామని తెలిపారు. గృహ నిర్మాణాల కోసం అధిక విద్యుత్ వినియోగిస్తే విద్యుత్ చార్జీలలో 50శాతం రాయితీ ఇస్తామన్నారు. గృహ నిర్మాణాల కోసం అధిక విద్యుత్ వినియోగిస్తుంటే 2025 మార్చి నుంచి జూన్ నెలలోపు వినియోగదారులు ఆ అధిక విద్యుత్ చార్జీలు చెల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపిఈఆర్‌సి మెంబర్స్ పివిఆర్‌కె రెడ్డి పాల్గొన్నారు.



టారిఫ్ రేట్లను విడుదల చేస్తున్న చైర్మెన్ రామ్‌సింగ్ ఠాగూర్

# విద్యార్థులు పరిశోధన వైపు.. అడుగులు వేయాలి

## – క్లస్టర్ యూనివర్సిటీ ఉప కులపతి డివిఆర్ సాయిగోపాల్

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్ న్యూస్ :** నేటి సమాజానికి అనుగుణంగా విద్యార్థులు పరిశోధనల వైపు అడుగులు వేసి సృజనాత్మకమైన అంశాలపై పట్టు సాధించాలని క్లస్టర్ యూనివర్సిటీ ఉప కులపతి డివిఆర్ సాయిగోపాల్ అన్నారు. గురువారం క్లస్టర్ యూనివర్సిటీ అనుబంధ కెవిఆర్ మహిళా



పరిశోధనలను పరిశీలిస్తున్న ఉప కులపతి,రిజిస్ట్రార్

కళాశాల నందు వృక్షశాస్త్ర విభాగపు ఆద్వర్యంలో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృక్షశాస్త్రంపై విద్యార్థులు అవగాహన పెంచుకుని భవిష్యత్తులో వచ్చే వ్యాధుల నుంచి కాపాడుకునేందుకు ఉపయోగపడుతుందన్నారు. అనంతరం యూనివర్సిటీ రిజిస్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆర్గానిక్ మొక్కలు తినడం ద్వారా శరీరానికి మంచి పౌష్టికాహారం లభించినట్లు అవుతుందన్నారు. విద్యార్థులు ప్రతిరోజు ఆర్గానిక్ ఫుడ్స్ తినేలా దినచర్యలో భాగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కెవి రంగారెడ్డి,అధ్యాపకులు సునీత తదితరులు పాల్గొన్నారు.

# శివనందిలో శివరాత్రి బ్రహ్మోత్సవాలు

**బండిఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** కడమలకాల్వ గ్రామంలో వెలసిన శివనందీశ్వర దేవాలయంలో శివరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి నాగ ప్రసాద్ తెలిపారు. నవనందులలో ఒకటైన శివనంది ఆలయంలో శివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రతి ఏటా రంగ రంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ ఆలయం 6వ శతాబ్ధంలో రెండవ పులకేశి ఆధ్వర్యంలో నిర్మించిన అతి పురాతనమైన ఆలయం. దీంతో ఈనెల 26వ తేదీన మహాశివరాత్రి పర్వదినం రోజున రాత్రి లింగోద్భవ సమయంన స్వామివారికి కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నారు.

# పేద ముస్లీం యువతులకు సామూహిక వివాహాలు

## – రూ.50 వేల అందజేత

## – అంజుమన్ అధ్యక్షులు నశ్యం ఖుద్దూస్



మాట్లాడుతున్న ఖుద్దూస్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** పేద ముస్లీం యువతులకు అంజుమన్ ఆధ్వర్యంలో సామూహిక వివాహాలు జరిపించి రూ. 50 వేల కానుకగా అందజేస్తున్నట్లు అంజుమన్ అధ్యక్షులు నశ్యం కుద్దూస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రీల్ 10న అంజుమన్ షాధీఖానాలో ఉచిత సామూహిక వివాహాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏప్రీల్ 5 ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న అంజుమన్‌లో దరఖాస్తులు పూర్తి చేసి వధువరుల ఆధార్, బ్యాంక్ ఖాతాల జీరాక్స్, ఫోటోలు జత చేసి ఇవ్వాలని అన్నారు. వధువు నంద్యాలకు చెంది 18 ఏళ్ళు నిండి ఉండాలని అన్నారు. అంజుమన్ షాధీఖానాలో సామూహిక వివాహ వేధికలో నిఘా చేసుకోవడానికి సిద్ధ పడిన పేద ముస్లిం యువతులు త్వరగా సిద్ధ పడాలని అన్నారు. వివాహం రోజుననే వధువు పేరున రూ. 50 వేల చెక్కు అందజేస్తామని అన్నారు. పేద ముస్లిం యువతులు దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు.

# నిరుద్యోగ యువత భవిష్యత్తు కోసం మెగా జాబ్‌మేళా

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లాలో నిరుద్యోగ సమస్యను తగ్గించి యువతకు ఉద్యోగ అవకాశాలను అందించాలనే ఉద్దేశంతో ఫిరోజ్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర మంత్రి ఫరూక్ ఆదేశాల మేరకు తమ సొంత నిధులతో భారీ మెగా జాబ్‌మేళా ఏర్పాటు చేసి



నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి శ్రీకాంత్‌రెడ్డితో మాట్లాడుతున్న ఎన్ఎండి ఫిరోజ్

30కి పైగా ప్రముఖ కంపెనీలను నంద్యాలకు రప్పించి 3వేల మంది యువతీ యువకులకు ఉపాధి కల్పించబోతున్నారు. ఈగొప్ప కార్యక్రమానికి సంబంధించి నంద్యాల జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి శ్రీకాంత్‌రెడ్డితో కలిసి తెలుగుదేశం పార్టీ నంద్యాల అసెంబ్లీ కార్యాలయంలో చర్చించి ప్రణాళికను సిద్ధం చేశారు. ఈసందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ ఒకమంచి ఉద్యోగం మారుమూల పేద కుటుంబాన్ని సైతం పేదరికం నుంచి వెలుగులోకి తెచ్చే శక్తి కలిగి ఉంటుందన్నారు. నిరుద్యోగాన్ని తుడిచిపెట్టే మార్గం ఒక్కటే సరైన ఉద్యోగ అవకాశాన్ని అందించడమేనని అన్నారు. నంద్యాల జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ఫిరోజ్ చేస్తున్న ఈ గొప్ప ప్రయత్నం నంద్యాల యువత జీవితాలను మార్చే పరివర్తనకు నాందిలామారుతుందని తెలిపారు. అతి త్వరలో మెగా జాబ్‌మేళా పూర్తి వివరాలు తెలియస్తామని తెలిపారు.

# కేంద్ర బృందం పర్యటనపై రహస్యం ఎందుకో ?

**మహానంది, మేజర్‌న్యూస్ :** 20 24-2025 ఆర్థిక సంవత్సరం వరకు గాను చేపట్టిన ఉపాధి హా మీ పనులపై కేంద్ర బృందం పర్య టనకు వస్తే అధికారులు రహస్యంగా వారి పర్యటనను ఉంచడం పలు విమర్శలకు తావిస్తుంది. గురువారం మహా నంది మండలం లోని తమ్మడపల్లి, బుక్కాపురం గ్రామాల పంచాయతీల పరిధిలో కేంద్ర బృందమైన సీనియర్ అకౌంట్ ఆఫీసర్ రాజేష్‌కుమార్, అకౌంట్ కన్సటెంట్ మామ్‌చంద్‌ల బృందం మండలంలో ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఉపాధి హామీ ద్వారా జరుగుతున్న పనులను వారు పరిశీలించారు. కేంద్ర బృందం పర్యటనకు వస్తే కనీసం మండల పాత్రికేయులకు సమాచారం అందించాలన్న ఆలోచన లేకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. విలేఖరుల వస్తే ఎక్కడ ప్రశ్నిస్తారో అంటూ వారి రహస్యాలు ఎక్కడ బయటపడతాయోనని భయాందోళనకు గురై పాత్రికేయులకు సమాచారం అందించలేదన్న విమర్శలు మండల అధికారులపై వినిపిస్తున్నాయి. ఇలా ఉపాధి హామీ పనుల సమాచారం ఏనాడు కూడా పాత్రికేయులకు అందించకుండా వ్యవహరిస్తున్న మండల స్థాయి అధికారులపై, జిల్లా స్థాయి అధికారులపై అవినీతి ఆరోపణలు ప్రజలు గుప్పిస్తున్నారు.



ఉపాధి హామీ పనుల నిర్వహణపై చర్చిస్తున్న కేంద్ర బృందం

**పనులను పరిశీలించిన కేంద్ర బృందం:** మినస్టరీ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ న్యూఢిల్లీ బృందం గురువారం మహానంది మండలంలో ఉపాధి హామీ పనులను పరిశీలించింది. బుక్కాపురం గ్రామ పంచాయతీ నందు సీసీ రోడ్ల పనులను, తమ్మడపల్లె గ్రామంలో ఉపాధి హామీ నిధులతో నిర్మిస్తున్న మినీ గోకులం షెడ్డును కేంద్ర బృందం సీనియర్ అకౌంట్ ఆఫీసర్ రాజేష్‌కుమార్, అకౌంట్ కన్సటెంట్ మామ్‌చంద్‌లు పరిశీలించారు. వీరి వెంట నంద్యాల క్లస్టర్ అసిస్టెంట్ ఆఫీసర్ బాలాజీ నాయక్, మండల అధికారులు పాల్గొన్నారు.

# భృంగి వాహనాధీశా.. పాహిమాం





(మొదటిపేజీ తరువాయి)

పరివార దేవతామూర్తులకు కర్పూర నీరాజనాలు సమర్పించుకుంటూ ఉత్సవాన్ని అలయం వెలుపలకి తోడ్కొనివచ్చారు. ఉత్సవం ముందు పలువురు కళాకారుల నృత్యాలు,కోలాటలు,నాదస్వరం, చెక్కభజనలు,రాజ భటులవేషాలు,కేరళ చండీమేళం, కొమ్ముకొయ్య నృత్యం, ముంబాయ్ఢ్న థాషా,మహిళా వీరగాసి కన్నడ జానపద కళా ప్రదర్శన,పురుషుల వీరగాసి కన్నడ కళా ప్రదర్శన,కాశికానృత్యం భక్తు లను అలరించాయి. భక్తుల శివనామస్మరణతో కళాకారుల సందడితో పరమేశ్వరుడి పరమ భక్తుడైన భృం గి పులకించిపోయారు. వేలాది మంది భక్తులు భృంగి వాహనాధీశులైన స్వామి అమ్మవార్ల దివ్యమంగళ స్వరూపాన్ని దర్శించి దీవెనలిమ్మని వేడుకున్నారు. గంగాధర మండపం నుంచి నందిమండపం,బయలు వీరభద్రస్వామి ఆలయం వరకు గ్రామోత్సవం శోభయమానంగా సాగింది. ఈ సందర్భంగా నిత్య కళారాధన వేదిక,శివదీక్ష శిబిరాలు, పుష్కరిణి వద్ద నిర్వహిస్తున్న వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు కూడా భక్తులను అలరిస్తున్నాయి.

**శ్రీశైలంలో నేడు :** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవరోజు శుక్రవారం శ్రీభ్రమరాంబా మల్లికార్జున స్వామిఅమ్మవారులు హంసవాహనంపై భక్తులకు దర్శనమివ్వనున్నారు. అనంతరం ఆలయ పురవీధులలో గ్రామోత్సవం నిర్వహిస్తారు. అలాగే విజయవాడ దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం వారిచే శ్రీభ్రమరాంబా మల్లికార్జున మల్లికార్జున స్వామిఅమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించనున్నారు.



# అడుగులన్నీ.. మల్లన్న సన్నిధి వైపే..

- దట్టమైన నల్లమల అడవుల గుండా భక్తుల పాదయాత్ర



నల్లమల అడవుల గుండా పాదయాత్రగా తరలివస్తున్న భక్తులు



దర్శనార్థమై ఆలయ క్యూలైన్లో వేచి ఉన్న భక్తజనం



మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా భక్తులు శ్రీశైలానికి భారీగా తరలివస్తున్నారు.నల్లమల అడవుల గుండా పాదయాత్రగా చేరుకుంటున్నారు.ఆత్మకూరు వెంకటాపురం నుండి శ్రీశైలం చేరుకుంటున్నారు. దీంతో కైలాస ద్వారం రద్దీ వాతావరణం నెలకొంది.ఇప్పటికే వేలాది మంది శ్రీశైలానికి చేరుకున్నారు. మరోవైపు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు చేపట్టారు. తాత్కాలిక వసతి ఏర్పాట్లు చేస్తున్నారు.శివ స్వాములకు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేసి దర్శన భాగ్యం కల్పిస్తున్నారు. వేకుజామునే ఆలయ ద్వారాలు తెరిచి ప్రత్యేక పూజలు. అనంతరం భక్తులను శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనానికి అనుమతిస్తున్నారు.భక్తుల రద్దీ దృష్ట్యా విస్తృత ఏర్పాట్లు చేపట్టారు.

**శ్రీశైలం,మేజర్ న్యూస్:**

# ఆర్యవైశ్యులకు అండగా బీజేపీ

- సేవకు ఆర్యవైశ్యులు ప్రతిరూపాలు
- ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఆర్యవైశ్య మహిళా రేఖా గుప్తా
- నంద్యాలలో బీజేపీ సంబరాలు



సంబరాల్లో ఆర్యవైశ్యులు

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** దేశ వ్యాప్తంగా ఆర్యవైశ్యులకు భారతీయ జనతా పార్టీ అండగా ఉందని నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు అభిరుచి మధు అన్నారు. ఆర్యవైశ్యులు సేవకు ప్రతిరూపాలన్నారు. ఆర్యవైశ్య మహిళా రేఖా గుప్తాకు బీజేపీ అధిష్టానం ఢిల్లీ ముఖ్యమంత్రిగా ప్రకటించిన నేపథ్యంలో నంద్యాలలోని బీజేపీ కార్యాలయంలో సంబరాలు జరిపారు. నంద్యాల జిల్లా కేంద్రంలోని పలువురు ప్రముఖ ఆర్యవైశ్యులు సంబరాల్లో పాల్గొని బాణ సంచా పేలుస్తూ స్వీట్లను పంచారు. అనంతరం అభిరుచి మధు మాట్లాడుతూ ముందుగా రేఖా గుప్తాకు ఆయన అభినందనలు తెలిపారు. ఆర్యవైశ్యుల వెనుక ప్రధాని నరేంద్రమోడి నిలిచారన్నారు. ఢిల్లీ ప్రజల ముందు రేఖా గుప్తాను నిలిపారన్నారు. 27 సంవత్సరాల బీజేపీ కలను ఢిల్లీ ప్రజలు నెరవేర్చారన్నారు. ఢిల్లీ సార్వత్రిక ఎన్నికల్లో హేమా హేమీలు పోటీ చేసినా బీజేపీ ముందు నిలబడలేక పోయారన్నారు. గత పాలకుల పాలనపై విసిగేత్తిన ప్రజలు బీజేపీకి పట్టం కట్టారన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా ప్రతి నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థులకు అఖండ మెజార్టీని అందించారన్నారు. ఢిల్లీని పదేళ్ళు పాలించిన ఆప్ అధినేత కేజ్రివాల్



విలేఖరులతో మాట్లాడుతున్న అభిరుచి మధు

అవినీతిలో కూరుకొని పోయారని ఆరోపించారు. అవినీతి లేని పాలన కోసం ఢిల్లీ ప్రజలు బీజేపీకి పట్టం కట్టారన్నారు. ఢిల్లీని అభివృద్ధి చేసే బాధ్యతను బీజేపీ చేపడుతుందన్నారు. ఆర్యవైశ్యులు విశ్వాసంతోపాటు సేవా గుణంతో ప్రజలకు సుపరిపాలన అందిస్తారనే నమ్మకంతో బీజేపీ అధిష్టానం రేఖా గుప్తాకు అవకాశం కల్పించిందన్నారు. దేశంలోని ప్రధాన పార్టీలు ఆర్యవైశ్యులను ఓటు బ్యాంక్‌గా చూస్తున్నాయని ఆరోపించారు. బీజేపీ ఆర్యవైశ్యులకు పాలనా పగ్గాలని అందించిందన్నారు. దేశ వ్యాప్తంగా ఆర్యవైశ్యుల్లో ధైర్యం నింపడానికి బీజేపీ రేఖా గుప్తాకు సముచిత స్థానం కల్పించిందన్నారు. సామాన్య కార్యకర్తగా పార్టీలోకి వచ్చిన రేఖా గుప్తా అంచెలంచెలుగా ఎదుగుతూ రాజకీయాల్లో చురుగ్గా పాల్గొంటూ వచ్చారన్నారు. ఆమె నిబద్ధతతను గుర్తించిన అధిష్టానం ఢిల్లీ పీఠంపై కూర్చొపెట్టిందన్నారు. పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తూ ఢిల్లీని అభివృద్ధి చేయడంలో ఆమె ముందుంటారన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఆర్యవైశ్య ప్రముఖులు బింగుమళ్ళ శ్యామ్‌సుందర్ గుప్తా, కశెట్టి కృష్ణమూర్తి, కశెట్టి చంద్రశేఖర్, మేడా మురళీధర్, మారం వినయ్, జెవిసి ప్రసాద్, గెలివి శేఖర్, బొగ్గరపు ఆంజనేయులు, శేషయ్య, రవికుమార్‌లు మాట్లాడుతూ ఆర్యవైశ్య మహిళ గుప్తాను ముఖ్యమంత్రిని చేసిన బీజేపీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్ షాకు ధన్యవాదాలు తెలిపారు. దేశ వ్యాప్తంగా బీజేపీకి ఆర్యవైశ్యులు అండగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్‌బాబు, రామమోహన్‌రావు, గోపాల్, రంగారావు, నారాయణ, శివ సాయి, నాగ షణ్ముక, గంగాధర్, మురళి మోహన్, చల్లా మధు, శోభారాణి, రాజేశ్వరీ, ప్రసన్న లక్ష్మీ, ఇందుమతి తదితరులు పాల్గొన్నారు.

# శివ సేవకులతో శ్రీశైలం ఈవో సమావేశం



**శ్రీశైలం,మేజర్ న్యూస్:** మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీశైల దేవస్థానం ఈవో ఎం.శ్రీనివాసరావు శివ సేవకుల బృందాల నిర్వాహకులతో ప్రత్యేకంగా సమా వేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్వచ్ఛంద సేవకు సంబంధించి శివ సేవకుల బృంద నిర్వాహకులకు కార్య నిర్వహణాధికారి పలు సూచనలను చేశారు. ఈ సందర్భంగా ఈవోళమాట్లాడుతూ.. శివ సేవకులందరూ కూడా అంకిత భావం తో స్వచ్ఛంద సేవలను అందించాలన్నారు. ముఖ్యంగా క్యూ కాంప్లెక్స్, క్యూలైన్లు, ఆలయ ప్రాంగణం, అన్నప్రసాద వితరణ యాత్రిక సహాయ కేంద్రాలు (హెల్ప్ డెస్కు),కల్యాణకట్ట మొదలైన చోట్ల స్వచ్ఛంద సేవకులు ఇతోధికంగా సేవలను అందించాలన్నారు. శివ సేవకులం దరు కూడా వారికి కేటాయించిన ప్రదేశాలలో ఆయా సేవలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వర్తించా లన్నారు. ముఖ్యంగా శివసేవకులంతా కూడా సమయ పాలనను పాటించాలన్నారు. యాత్రికులతో మర్యాద పూర్వ కంగా మెలగాలన్నారు. ప్రతి యాత్రికుడిని కూడా దేవస్థా నానికి అతిథిగా భావించాలన్నారు. హెల్ప్ డెస్కులో సేవలు అందించే శివసేవకులు భక్తులు అడిగిన సమాచారాన్ని ఓపికతో తెలియజేయాలన్నారు.

# సమగ్ర విద్యా సాంకేతిక కేంద్రంగా వర్చ్చువల్ స్టూడియో

**కర్నూలు, మేజర్ న్యూస్ ప్రతినిధి :** నగరంలోని వర్చ్చువల్ స్టూడియోను సాంకేతిక కేంద్రంగా తీర్చుదిద్దుతామని జిల్లా కలెక్టర్ పి రంజిత్‌భాషా అన్నారు. గురువారం ఎస్‌బిఐ కాలనీలో వర్చ్చువల్ స్టూడియోను జిల్లా విద్యాధికారి ఎస్ శ్యామూల్‌పాల్‌తో సందర్శించిన ఆయన పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎస్ఈ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్‌భాషా

# డియస్సీ టెట్ ప్రత్యేకం జాగ్రఫీ



## గ్లోబు

**1. క్రీ.శ. 1492లో కొలంబస్ భారతదేశాన్ని చేరాలను కొని బయలుదేరి ఏ దీవుల వద్ద ఆగిపోయారు?**
1. కరేబియన్ దీవులు
2. హొనోలులు దీవులు
3. ఫీజీ దీవులు
4. ఫిలిప్పిన్స్ దీవులు

**2. క్రింది వాటిలో సరికాని వాక్యాన్ని గుర్తించండి.**
1. భూమి స్థితి ఒక డిగ్రీ రేఖాంశం మేర జరగడానికి 4 నిమిషాలు పడుతుంది.
2. ప్రపంచాన్ని 22 కాల మండలాలుగా విభజిస్తారు.
3. ఒక్కొక్క రేఖాంశం వద్ద వేరు వేరు సమయం అవుతుంది.
4. ఒక్కొక్క కాలమండలం 150 రేఖాంశాల మేర ఉంటుంది.

**3. ఖండచలన సిద్ధాంతాన్ని రూపొందించిన శాస్త్రవేత్త ఎవరు?**
1. ఆల్ఫ్రెడ్ హెకొటియస్
2. హెరిస్ డోటస్
3. ఆల్ఫ్రెడ్ వెజినర్
4. ఆడమ్ స్మిత్

**4. క్రింది ఖండాలను పరిశీలించి భూమధ్యరేఖ ఏయే ఖండాల గుండా పోదో గుర్తించుము.**
ఎ. ఆసియా
బి. ఉత్తరఅమెరికా
సి. దక్షిణ అమెరికా
డి. యూరప్
ఇ. ఆఫ్రికా
ఎఫ్. ఆస్ట్రేలియా
1. బి,ఇ మరియు ఎఫ్
2. డి,బి మరియు ఎఫ్
3. ఎ,బి మరియు సి
4. ఎ,సి మరియు డి

**5. క్రింది వాటిని పరిశీలింపుము.**
ప్రతిపాదన (ఎ) – భూమి మీద కాలాలు ఏర్పడుతున్నవి
కారణం (ఆర్) – కక్ష తలంలో పోలిస్తే భూమి అక్షం వంగి ఉండడం.
1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.
2. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.
3. (ఎ) సరైనది కాని (ఆర్) సరైనది కాదు.
4. (ఎ) సరైనది కాదు కాని (ఆర్) సరైనది.

**6. అంటార్కిటికా మంచు కవచం అని దేనిని అంటారు.**
1. ఉత్తర ధృవం
2. ఎర్ర సముద్రం
3. కాస్పియన్ సముద్రం
4. దక్షిణ ధృవంలో విపరీతంగా కురిసిన మంచు

**7. క్రింది వాటిలో సరైన వాటిని గుర్తించండి.**
ఎ. భూమి పడమర నుండి తూర్పునకు భ్రమణం చేస్తుంది.
బి. భూమి మీద ఉత్తర, దక్షిణ ప్రాంతాల్లో ధృవాలు



విస్తరించి ఉన్నాయి.
సి. ధృవాలను కలుపుతూ గీయబడిన రేఖను 'అక్షం' అంటారు.
డి. ఈ అక్షం చుట్టూ భూమి భ్రమణం చేస్తుంది.
1. ఎ మరియు బి
2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి
4. ఎ,బి,సి,డి

**8. క్రింది వాటిని జతపరుచుము.**

| | |
|---|---|
| 1. $0^0$ అక్షాంశం | ఎ. గ్రీనిచ్ రేఖాంశం |
| 2. $23^0\ ^1/_2$ ఉత్తర అక్షాంశం | బి. మకర రేఖ |
| 3. $23^0\ ^1/_2$ దక్షిణ అక్షాంశం | సి. కర్కాటక రేఖ |
| 4. $0^0$ రేఖాంశం | డి. భూమధ్యరేఖ |

1. 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
2. 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
3. 1–సి, 2–డి, 3–బి, 4–ఎ
4. 1–బి, 2–డి, 3–ఎ, 4–సి

**9. గ్లోబు మీద అక్షాంశాలు, రేఖాంశాలలో గీతలతో ఉన్న గళ్ళని ఏమంటారు?**
1. చతురస్రం
2. గడులు
3. గ్రిడ్
4. పైవేవీకావు

**10. క్రింది అంశాల వాస్తవికతను గుర్తించుము.**
ఎ. చంద్రుడి పై నుండి భూమిని చూసినపుడు భూమి నీలి చందమామ లాగా కనిపిస్తుంది.
ఆర్. భూమి మీద అధిక భాగంలో మహాసముద్రాలు ఆవరించి ఉండటం.
1. ఎ మరియు ఆర్ నిజమైనవి.
2. ఎ తప్పు మరియు ఆర్ నిజం.
3. ఎ నిజం మరియు ఆర్ తప్పు.
4. ఎ మరియు ఆర్ రెండూ తప్పు.

**11. క్రింది వాటిలో సరిగ్గా జతచేసిన దానిని గుర్తించుము.**
ఎ. భూమి బల్లపరుపుగా ఉందని నమ్మిన కాలం : 600 సంవత్సరాల క్రితం
బి. శాస్త్రవేత్తలు, నావికులు భూమి గుండ్రంగా ఉందని గ్రహించిన కాలం : క్రీ.శ. 1400ల కాలం.
సి. కొలంబస్ : ఇటలీ దేశ నావికుడు
డి. కొలంబస్ ఐరోపా పశ్చిమ దిశగా బయలుదేరి భారతదేశాన్ని చేరాలనుకున్న సం. : క్రీ.శ. 1498
1. ఎ మరియు బి
2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి
4. ఎ,బి,సి,డి

**12. క్రింది మహాసముద్రాలను పరిశీలించి వాటిని అవరోహణ క్రమంలో అమర్చండి.**
1. పసిఫిక్, హిందూ, అట్లాంటిక్, ఆర్కిటిక్
2. పసిఫిక్, అట్లాంటిక్, హిందూ, ఆర్కిటిక్
3. పసిఫిక్, హిందూ, ఆర్కిటిక్, అట్లాంటిక్
4. ఆర్కిటిక్, హిందూ, అట్లాంటిక్, పసిఫిక్

**13. క్రింది వ్యాఖ్యానాలను పరిశీలించి వాటిలో సరైన దానిని గుర్తించుము.**
ఎ. భూమి ఒక బంతిలాగా గోళాకారంలో ఉంటుంది.
బి. మనం భూమి మీద పడతాం కాని, భూమిపై నుండి పడిపోం.
సి. ఎందుకంటే భూమి ఒక బలమైన అయస్కాంతంలాగా పనిచేస్తుంది.
1. ఎ మాత్రమే
2. బి మరియు సి మాత్రమే
3. ఎ మరియు బి
4. ఎ,బి మరియు సి

**14. క్రింది వానిలో గోండ్వానా భూమిలో లేనటువంటి ప్రాంతం ఏది?**
1. దక్షిణ అమెరికా
2. ఆఫ్రికా
3. మడగాస్కర్
4. ఉత్తర అమెరికా

**15. క్రింది వాటిలో సరికాని దానిని గుర్తించుము.**
ఎ. భూమి ఖచ్చితమైన గోళాకారంగాను, గుండ్రం గాను ఉంటుంది.
బి. ఉత్తర, దక్షిణ ధృవాల వద్ద ఉబ్బెత్తుగాను, భూమధ్యరేఖ ప్రాంతంలో నొక్కుకుపోయి ఉంటుంది.
సి. భూమి ఆకృతికి సంబంధించి ఒక ఆసక్తికరమైన విషయమేమంటే మనం ఒకచోట నుంచి ఒకే దిశలో వెను తిరగకుండా ప్రయాణం చేయడం మొదలు పెడితే తిరిగి అదే స్థానానికి చేరుతాం.
1. ఎ మరియు బి
2. బి మరియు సి
3. ఎ మరియు సి
4. ఎ,బి మరియు సి

**16. గ్రిడ్ వల్ల ఉపయోగం కాని అంశం ఏది?**
1. ఒక ప్రదేశం యొక్క ఉష్ణోగ్రత తెలుసుకోవచ్చు.
2. ఒక ప్రదేశానికి ఎలా చేరుకోవాలో తెలుసుకోవచ్చు.
3. ఒక ప్రదేశం పరిమాణాన్ని తెలుసుకోవచ్చు.
4. ఒక ప్రదేశంలో సమయం తెలుసుకోవచ్చు.

**17. క్రింది అంశాల వాస్తవికతను గుర్తించుము.**
ఎ. భూమి మీద ఉత్తర, దక్షిణ ధృవాలు మంచుతో కప్పబడి ఉంటాయి.
బి. ఉత్తర ధృవం గడ్డకట్టిన మహాసముద్రంలా ఉంటుంది
సి. దక్షిణ ధృవం విపరీతంగా కురిసిన మంచుతో నిండి ఉంటుంది.
1. ఎ నిజం, బి మరియు సి తప్పు.
2. ఎ,బి మరియు సి నిజం
3. ఎ,బి నిజం మరియు సి తప్పు
4. ఎ తప్పు బి మరియు సి నిజం.

**జవాబులు :**
1)1, 2)2, 3)3, 4)2, 5)1, 6)4, 7)4, 8)2, 9)3, 10)1, 11)3, 12)2, 13)4, 14)4, 15)1, 16)3, 17)2



పాదం సుధాకర్
ఫ్యాకల్టీ, హైదరాబాద్.

# ఎకానమి

## APPSC, TGPSC గ్రూప్-1, 2, JL, DL



### పేదరికం (పావర్టీ)

**అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవం :**
- 1993లో ఐక్యరాజ్యసమితి అక్టోబరు 17న అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవంగా ప్రకటించింది.
- యుఎన్‌డిపి, మానవ పేదరిక సూచిక అనే భావనను 1997లో ప్రవేశపెట్టినది.

**అంత్యోదయ అన్న యోజన :**
- ఈ పథకంను 2000సంవత్సరంలో ప్రారంభించారు.
- మొదట రాజస్థాన్‌లో అమలు చేసారు. తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో అమల్లోకి వచ్చింది.
- పేద ప్రజలకు ఆహార భద్రత కల్పించటం కోసం, అధిక సబ్సిడీ ధరలకు ఆహారాన్ని అందించడం ప్రధాన లక్ష్యం.
- ఈ పథకం క్రింద పేదలకు ప్రతినెలా 35 కిలోల ఆహారధాన్యాలు అందించబడతాయి. ఇందులో 20 కిలోల గోధుమలస్తు, 15 కిలోల బియ్యం అందించబడతాయి.
- కిలో బియ్యంపై రూ.3, గోధుమలపై రూ.2 చొప్పున సబ్సిడీ ఇవ్వబడుతుంది.
- ఈ పథకం క్రింద సంక్షేమ సంస్థలకు, హాస్టళ్ళకు కూడా బీపిఎల్ ధరలకు ఆహార ధాన్యాలను అందజేయడం జరుగుతుంది.
- 2023 నుండి ఒక సంవత్సరం పాటు లబ్ధిదారులకు ఉచితంగా ఆహారధాన్యాలు అందించాలని నిర్ణయించారు.
- 2024 నుండి వచ్చే ఐదేళ్ళపాటు ఉచిత ఆహారధాన్యాల సదుపాయం ఉన్నది.
- భారతదేశంలో 5వ పంచవర్ష ప్రణాళిక ప్రధాన లక్ష్యం పేదరిక నిర్మూలన. 4వ పంచవర్ష ప్రణాళిక కాలంలో పేదరిక నిర్మూలనను ఇందిరాగాంధీ ఇచ్చిన నినాదం 'గరీభీ హఠావో'
- మోహన్ గురుస్వామి మరియు రోనాల్డ్ జోసఫ్ అబ్రహంలు దారిద్ర్యరేఖను పునర్ నిర్వచించారు. వీరు పేదరికపు రేఖకు విద్య, వైద్యం మరియు శక్తి మొదలైన అంశాలను చేర్చాలని సూచించారు.

ప్రాక్టీస్ బిట్స్ :

**1. కింది వానిలో ఎమ్‌పిసిఇ యొక్క పూర్తి రూపం ఏది?**
ఎ. నెలసరి తలసరి వినియోగ వ్యయం
బి. గరిష్ట తలసరి వ్యయం
సి. కనీస నెలసరి తలసరి వినియోగ వ్యయం
డి. నెలసరి తలసరి ఆదాయం
జవాబు : ఎ

**2. పేదవారి ఆహారం మరియు పౌష్టికాహార స్థాయిలను మెరుగు పరచడానికి భారత ప్రభుత్వం ఈ క్రింది వానిలో ఏ కార్యక్రమాన్ని ప్రారంభించింది?**
ఎ. సమగ్ర శిశు అభివృద్ధి పథకం
బి. మధ్యాహ్న భోజన పథకము
సి. ప్రజా పంపిణీ పథకము డి. పైవన్నీ
సమాధానము : డి

**3. యునైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ద్వారా గుర్తించబడిన పేదరికం యొక్క రెండు వర్గాలు క్రింది వానిలో ఏవి?**
ఎ. ఆదాయం మరియు సాపేక్ష పేదరికం
బి. ఆదాయం మరియు మానవ పేదరికం
సి. ఆదాయం మరియు నిరపేక్ష పేదరికం
డి. గ్రామీణ మరియు సాపేక్ష పేదరికం
జవాబు : బి

**4. ఈ క్రింది వానిలో ఏ దేశాలలో సాపేక్ష పేదరికం ఉంటుంది?**
ఎ. అభివృద్ధి చెందుతున్న దేశాలు
బి. పెట్టుబడిదారీ దేశాలు
సి. అభివృద్ధి చెందిన దేశాలు
డి. సోషలిస్టు దేశాలు.
జవాబు : సి

**5. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలకు పేదరికం యొక్క రోజువారీ కేలరీల అంచనా?**
ఎ. 2100 కంటే తక్కువ బి. 2000 కంటే తక్కువ
సి. 2200 కంటే తక్కువ డి. 2400 కంటే తక్కువ
జవాబు : డి

**6. పట్టణ ఆర్థిక వ్యవస్థలకు పేదరికం యొక్క రోజువారీ కేలరీల అంచనా?**
ఎ. 2000 కంటే తక్కువ
బి. 2100 కంటే తక్కువ
సి. 2022 కంటే తక్కువడి. 2400 కంటే తక్కువ
జవాబు : బి



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.

## డీఎస్సీ నందు సమగ్ర శిక్ష ఉద్యోగులకు ప్రాధాన్యత కల్పించాలి


మాట్లాడుతున్న సీఆర్పి ఉద్యోగుల సంఘం నాయకుడు పుల్లన్న

**గోనెగండ్ల, మేజర్‌న్యూస్ :** వచ్చే డీఎస్సీలో సమగ్ర శిక్ష ఉద్యోగులకు ప్రాధాన్యత కల్పించాలని సీఆర్పీ ఉద్యోగుల సంఘం నాయకుడు పుల్లన్న కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ విద్యశాఖ సమగ్ర శిక్ష నందు వివిధ విభాగాల కింద సీఆర్ ఎంటీ, ఎంఐఎస్, డీటీపీ, ఐఈఆర్టీ పీఆర్టీ, మెసెంజర్, అకౌంట్స్‌లలో 13 ఏళ్లుగా పనిచేస్తున్నమని అయితే గత ప్రభుత్వం కనీస వేతనం హెచ్‌ఎర్ పాలసీ ఎంటీఎస్ అమలు చేయక పోగా పని ఎక్కువ జీతం తక్కువ అన్నరీతిలో జరిగుతుందని ఆయన అన్నారు. వచ్చే డీఎస్సీ 2024 నందు ప్రాధా న్యత మార్కుల కింద గరిష్టంగా పది మార్కులు కేటాయిచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశా రు.గత ప్రభుత్వం ఉద్యోగ నియామాకాల్లో వెయిటేజ్ మార్కులు ఇవ్వలేదని వారు అన్నారు. కావున ఈ ప్రభుత్వం స్పందించి ప్రాధాన్యతా మార్కులు ఇవ్వాలని కోరారు. ఈ కార్య క్రమంలో సీఆర్పీలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే భూమా అఖిలప్రియను కలిసిన ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు

**ఆళ్లగడ్డ ,మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియను గురువారం ఇన్నర్ వీల్ క్లబ్ కమి టీసభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈనెల 28న ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ఎద్దుల పాపమ్మ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరిం చుకుని వంటల పోటీలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియను ఇన్నర్ వీల్ సభ్యులు ఆహ్వానించారు.


ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన దృశ్యం

## ఎమ్మెల్యే భూమాఅఖిలప్రియను కలిసిన వృక్షయజ్ఞం కమిటీ సభ్యులు

**ఆళ్లగడ్డ ,మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియను వృక్షయజ్ఞం కమిటీ వ్యవస్థా పకురాలు లావణ్య, రోటరీ ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి ఫ్లవర్ బొకే ను అందజేశారు. వృక్ష యజ్ఞం వ్యవస్థాపకురాలు లావణ్య ఆళ్లగడ్డలో పర్యావరణ పరిరక్షణ కోసం చేస్తున్న కార్యక్రమానికి తమ వంతు సహకారం అందించాల ని ఎమ్మెల్యే అఖిలప్రియను అభ్యర్థించారు. మొక్కల నర్సరీ ఏర్పాటుకు స్థలం కేటాయింపు చేయాలని వృక్షయజ్ఞం వ్యవస్థాపకురాలు లావణ్య ఎమ్మెల్యే అఖిలప్రియను కోరగా ఎమ్మెల్యే అఖిలప్రియ సానుకూలంగా స్పందించారు.

## జిల్లాలో నేను సైబర్ స్మార్ట్ కార్యక్రమం..

**జిల్లా ఎస్పీ ఆదేశాలతో అవగాహన కార్యక్రమాలు.**

**సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలు, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి..**



**కర్నూలు క్రైం ,మేజర్ న్యూస్ :** కర్నూలు జిల్లాఎస్పీ విక్రాంత్‌పాటిల్ ఆదేశాల మేరకు వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిల లో జిల్లా ఎస్పీ నూతనంగా శ్రీకారం చుట్టిన“నేనుసైబర్‌స్మార్ట్“ కార్యక్రమం పై పోలీసు అధికారులు ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నా రు. సైబర్ నేరాల బారిన పడకూడ దని కరపత్రాలు, లఘు చిత్రా లతో వివిధ కళాశాలలు, పాఠశాలలు, పట్టణాలు,గ్రామాలలో ప్రజలకు, విద్యార్థులకు పోలీసు లు అవగాహన కల్పిస్తున్నారు. డిజిటల్ అరెస్టు, జాబ్ ఫ్రాడ్స్, కెవైసి ప్రాఢ్స్, ఇన్వెస్ట్ మెంట్స్ ప్రాడ్స్,బ్యాంకు ఖాతాల ఓటిపిలు తెలియని వ్యక్తులకు షేర్ చేయవద్దని ,తెలియని లింకు ల పై క్లిక్ చేయరాదని తెలియజేస్తున్నారు.

## పి ఫోర్ సర్వే పకడ్బందీగా నిర్వహించాలి..ఎంపీడీవో


సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీవో చంద్రశేఖర్

**పాములపాడు, మేజర్ న్యూస్ :** సున్నా పేదరికమే లక్ష్యంగా గ్రామాలలో సచి వాలయ సిబ్బంది చే పి ఫోర్ సర్వే ప్రక్రి యను పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో చంద్రశేఖర్ గురువా రం సచివాలయ సిబ్బందికి ఆదేశించారు ఈ సందర్భంగా గురువారం మిట్ట కం దల, మద్దూరు, పెంచికల పల్లె, గ్రామా లలో సర్వే నిర్వహిస్తున్న ప్రాంతాలకు వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్లాన్ లో భాగంగా పేదరిక నిర్మూలనకు పి ఫోర్ ప్రభుత్వం ప్రైవేటు ప్రజల భాగ్యస్వామ్య విధాన సర్వే ప్రక్రియను మండలంలో పకడ్బందీగా నిర్వహిస్తామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ రుణాలకు నేడు ఇంటర్వ్యూలు

**బనగానపల్లెరూరల్,న్యూస్‌ః** బనగానపల్లె మండల పరిధిలోని ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారంనాడు కార్పోరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు ఇంటర్వ్యులు జరుగుతున్నట్లు ఎంపిడిఓ రమణ తెలిపారు. శుక్రవారంనాడు ఉదయం 10గంటల నుంచి ఆయా బ్యాంకు మేనేజర్ల సమక్షంలో ఇంటర్వ్యులు నిర్వహించి లబ్దిదారులను ఎంపికచేయనున్నట్లు వారు తెలిపారు. దరఖాస్తుదారులు తప్పనిసరిగా అప్లికేషన్ ఫామ్‌తోపాటు సంబంధిత ధృవపత్రాలను తమ వెంట తీసుకొని రావాలని వారన్నారు.

## భవన శివాగుపై వంతెన నిర్మాణం చేపట్టాలి

**పాములపాడు, మేజర్ న్యూస్ :** పాములపాడు మండల పరిధిలోని కంబలపల్లె ఇస్కాల గ్రామం మధ్యలో వెళుతున్న భవనాసి వాగు పై వంతెన నిర్మాణం చేపట్టాలని మాల మహానాడు నాయకులు అంకన్న నాగరాజు సాయి కృష్ణ జాన్‌లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం భవనాసి నది వద్ద ఉన్న నందీశ్వర ఆలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీశైలంకి ముఖద్వారం అయినా నందీశ్వర ఆలయం నుండే పాద



యాత్రకులు వెళ్తారని కర్ణాటక, నుండే కాకుండా ఇతర ప్రాంతాల నుండి కూడా భక్తులు నందీశ్వర ఆలయం దర్శించుకుని శ్రీశైలం వెళ్లడం ఆనవాయితీ అని ప్రభు త్వాలు మారుతున్న నాయకులు మాత్రం వంతెన నిర్మాణం నిర్లక్ష్యం వహిస్తున్నారని వరదల సమయాల్లో నది దాటాలంటే ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకోవాల్సిందేనని వంతెన నిర్మాణం చేపడితే కొత్తపల్లి మండలాలకు కూడా రాకపోకలు ఈ దారిని జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నవీన్ కుమార్ ప్రజా సంఘాల స్వాములు గోపాలకృష్ణ లక్ష్మీ నారాయణ అజయ్ సుగుణమ్మ ఇస్కాల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## లూయిస్ బ్రెయిలీ విగ్రహావిష్కరణకు సహకరిస్తా..!

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** కర్నూలు జిల్లాలో ఏర్పాటు చేయబోయే లూయిస్ బ్రెయిలీ విగ్రహావిష్కరణ తన సహకారం అందిస్తానని ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర రెడ్డి పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర దివ్యాం గుల సంక్షేమ సేవా సంఘాల గౌరవాధ్యక్షు లు, మల్లేల గ్రూపు అధినేత, సామాజికవేత్త ఆల్ఫ్రెడ్ రాజు అధ్యక్షతన కర్నూలు జిల్లా విజువల్ ఛాలెంజ్డ్ ఎంప్లాయిస్ అసోసియేష న్ జిల్లా అధ్యక్షులు ఎం. వీరేష్, రాష్ట్ర డిఈఎఫ్ అధ్యక్షులు బిసి నాగరాజులు ఎమ్మెల్యే బీవీని మర్యాద పూర్వకంగా కలిసి విసిఏ డైరీ 2016-వికలాంగుల హక్కుల చట్టం సూచికని ఆవిష్కరించారు. ఈ శివరాత్రి తర్వాత మన ఎమ్మిగనూరు నియోజకవర్గం నుంచి దివ్యాంగులందరూ ఎన్డీఏ కూటమి భాగస్వాములైన టిడిపి జాతీయ అధ్యక్షుడు, సీఎం నారా చంద్ర బాబునాయుడు, జనసేన పార్టీ అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఐటి శాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురంధేశ్వరిలను కలిసేందు కు చేపట్టబోయే దివ్యాంగుల కృతజ్ఞత ర్యాలీకి సంబంధించిన తేదీలను ఖరారు


ఎమ్మెల్యే బీవీ చేతులు మీదుగా డైరీని ఆవిష్కరిస్తున్న మల్లెల

చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

## డాక్టర్ ఎం.పి మద్దిలేటి రెడ్డికి పద్మశ్రీ ఇవ్వాలి – బి.సి రాజారెడ్డి


పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న బి.సి రాజారెడ్డి

**బనగానపల్లెమేజర్,న్యూస్‌ః** ప్రముఖ సముద్ర శాస్త్రవేత్త డాక్టర్ ఎం.పి మద్దిలేటి రెడ్డి సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ఇవ్వాలని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బి.సి రాజారెడ్డి కోరారు. నంద్యాల జిల్లా ఉయ్యాలవాడ మండలం సుద్దమళ్ల గ్రామ వాస్తవ్యులు, సుప్రసిద్ధ సముద్ర శాస్త్రవేత్త డాక్టర్ ఎం.పి మద్దిలేటి రెడ్డి (90) ఇటీవల కన్నుమూశారు. గురువారం కర్నూలులో ఆయన పెద్దకర్మ నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో బి.సి రాజారెడ్డి పాల్గొని డాక్టర్ ఎం.పి మద్దిలేటి రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. డాక్టర్ఎం.పి మద్దిలే టి రెడ్డి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సముద్రాల ను పరిశీలించి వాటిపై ఆరు పుస్తకాలను రచించారన్నారు. ఆయన రచించిన సముద్ర శాస్త్రాన్ని ప్రపంచంలోని అన్నియూనివర్సిటీల్లో పాఠాలుగా బోధిస్తున్నారన్నారు. లండన్‌లోని లైబ్రరీలో వరల్డ్స్ హు ఈజ్ హు అనే పుస్తకం లో ఇండియా నుండి పేర్కొనదగిన ముగ్గురు ప్రముఖ డాక్టర్ ఎం.పి మద్దిలేటి రెడ్డి ఒకరన్నారు. కెనడాలో ఉన్న ఆయన పుట్టిన నేలపై ఉన్న మమకారంతో భారతదేశానికి వచ్చి ఎన్నో రకాల సేవలు అందించారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆయన సేవలను గుర్తించి పద్మశ్రీ అవార్డు ప్రకటించాలని కోరారు.

## రాంకో సిమెంట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్‌ః** కొలిమిగుండ్ల మండలంలోని ఇటిక్యాల గ్రామంలో ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ వారి ఆదేశాల మేరకు క్షయవ్యాధి నిర్మూలన దిశగా ప్రచారం కార్యక్రమంలో భాగంగా రాంకో సిమెంట్ యాజమాన్యం వారు గురువారంనాడు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. పెట్నికోట గ్రామంలోని సచివాలయంలో డాక్టర్ శశిధర్ ఆధ్వర్యంలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో 124 మంది రోగులు వైద్య సేవలు వినియోగించుకున్నారు. రోజులకు రెండు నెలలకు సరిపడే మందులు ఉచితంగా పంపిణీ చేసినట్లు డాక్టర్లు తెలిపారు. ఆరోగ్యంప ట్ల తీసుకోవలసిన పలు జాగ్రత్తలను రోగులకు సూచించారు. వ్యాధులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని తెలిపారు. ఈ



రోగులకు మందులను అందిస్తున్న దృశ్యం

కార్యక్రమంలో మైన్స్ జి.ఎం అజ్మల్ అహ్మద్, మైన్స్ డీఎం నాయుడు, నరేష్, డాక్టర్ శశిధర్, సంస్థ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## పి-4 సర్వే సకాలంలో పూర్తి చేస్తాం- కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో పి-4 సర్వేను సకాలంలో పూర్తి చేస్తామని కలెక్టర్ గణియా రాజకుమారి అన్నారు. సర్వే ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందికి పూర్తి స్థాయి శిక్షణ ఇచ్చి మార్గదర్శకాలు జారీ చేశామన్నా రు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్‌కు గురువారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫిరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ సర్వేతోపాటు గ్రూప్ -2, ఇంటర్ మీడియట్, ఎంఎస్ ఎంఇ సర్వే పి-4 సర్వేపై సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫి రెన్స్‌లో కలెక్టర్‌తోపాటు డిఆర్ఓ రామునాయ క్, సిపిఓ వేణుగోపాల్‌లు పాల్గొన్నారు. రాజకుమారి మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో గురువారం నుంచి సర్వే ప్రారంభమైం దన్నారు. సర్వేలో మండల, నియోజకవర్గ



మాట్లాడుతున్న నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి

ప్రత్యేక అధికారులను భాగస్వామ్యులుగా చేసి సకాలంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసు కుంటున్నామన్నారు. మార్చి 2వ తేదీ నాటికి సర్వే పూర్తి చేసి సేకరించిన సర్వే వివరాల పై సంబంధిత అధికారులతో సమావేశాలు నిర్వహించి నివేదిక ప్రభుత్వానికి సమర్పిస్తా మన్నారు. జిల్లాలో మార్చి 1 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించే ఇంటర్ పరీక్షల కోసం ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని ఆదేశిం చారు. పరీక్షల ప్రశ్నా పత్రం మూమెంట్‌ను పోలీసులు తనిఖీలు చేసేలా చర్యలు తీసుకోవా లని డివిఇఓ సునీతను ఆదేశించారు. పరీక్షల కోసం ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌లో సిసి టివి కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, వైద్య శిబిరాలు, అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచాలన్నారు. పెండింగ్‌లో ఎంఎస్ ఎంఇ సర్వే పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు మున్సిపల్ కమీషనర్లు, ఎంపీడీవోలు ప్రత్యేక శ్రద్ధ తీసుకునేలా చర్య లు తీసుకోవాలని పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జవహర్‌బాబును ఆదేశించారు. డిఆర్‌డిఎ పిడి శ్రీధర్‌రెడ్డి, జడ్పీ సిఇఓ సుబ్బారెడ్డి, భూ గర్భ జల శాఖ డిడి రఘురా ం, నంద్యాల డిఎస్పీ ఐపిఎస్ మంద జావళి అల్ఫోన్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో మైనారిటీల సంక్షేమానికి పిఎంజెవికె కింద

# రూ.600 కోట్లు ఇవ్వండి



మాట్లాడుతున్న మంత్రి ఎన్ఎండి ఫరూక్

- కేంద్ర మంత్రి కిరణ్‌రిజిజుకు ఫరూక్ లేఖ

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ మైనారిటీల సామాజిక ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడానికి మైనారిటీల ప్రజల జీవన నాణ్యతను పెంపొందించడానికి ప్రధానమంత్రి జన్‌వికాస్ కార్యక్రమం కింద రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనుల ప్రతిపాదనలకు కేంద్రం వాటా కింద రూ.600కోట్లు ఇవ్వాలని కోరుతూ కేంద్ర మైనారిటీ మంత్రిత్వశాఖ పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజుకు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ గురువారం లేఖ రాశారు. కేంద్రమంత్రికి రాసిన లేఖలోని ముఖ్య అంశాలను ప్రస్తావిస్తూ అమరావతిలో మంత్రి ఫరూక్ ఒక ప్రకటన విడుదల చేశారు. మైనారిటీ సంక్షేమ కార్యక్రమాల అమలులో ఆంధ్రప్రదేశ్ ఒక మార్గదర్శక రాష్ట్రంగా కేంద్ర నిధులను ఉపయోగించుకుంటున్నదని పేర్కొన్నారు. రాష్ట్ర మైనారిటీల ఫైనాన్స్ కార్పొరేషన్, రాష్ట్రంలోని వక్ఫ్ భూముల రక్షణ, అభివృద్ధి కోసం, వక్ఫ్‌బోర్డు, తదితర మైనారిటీల సంక్షేమం కోసం ప్రధానమంత్రి 15పాయింట్ల కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడంలో కూడా ఏపీ ముందు ఉన్నదన్న విషయాన్ని కేంద్రమంత్రికి రాసిన లేఖలో పేర్కొన్నారు. ఇందులో భాగంగానే వెయ్యి కోట్లతో కార్యాచరణ సిద్ధం చేశామని కేంద్రం వాటా కింద రూ.600కోట్లు ఇవ్వాలని మంత్రి ఫరూక్ లేఖలో పేర్కొన్నారు. నంద్యాల, అనంతపురం, కర్నూలు జిల్లాల పరిధిలో 2మెగా సోలార్ పవర్ ప్లాంట్ల నిర్మాణానికి రూ.200కోట్లతో పాటు మరికొన్ని ప్రతిపాదనలు తయారు చేసినట్లు తెలిపారు. మొత్తం రూ.995కోట్ల ప్రతిపాదనలకు గాను కేంద్రం వాటా కింద రూ.600కోట్లు ఇవ్వాలని కేంద్రమంత్రికి రాసిన లేఖలో పేర్కొన్నారు.

# పి4 సర్వేను విజయవంతంగా నిర్వహించాలి

**కర్నూలు, మేజర్ న్యూస్ ప్రతినిధి :** ఈ నెల 20వ తేదీ నుండి మార్చి 2వ తేదీ వరకు చేపడుతున్న పి4 సర్వేను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ భాషా అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ ఆయా శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీలు,డైరెక్టర్లు ఉన్నతాధికారులతో కలిసి పి4 సర్వే, ఎంఎస్ఎంఈ సర్వే, ఇంటర్మీడియట్, గ్రూప్–2 పరీక్షల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో పబ్లిక్,ప్రైవేట్ పీపుల్ పార్ట్‌నర్‌షిప్ సర్వే ద్వారా 20శాతం అత్యంత పేదరికం కలిగిన వాళ్లను గుర్తించడం జరుగుతుందని మొదటి దశలో సర్వే జరుగుతున్న జిల్లాలో కర్నూలు జిల్లా ఒకటని పేర్కొన్నారు. ఈ నెల 18వ తేదీన జడ్‌పి సిఈఓ, ఎంపిడిఓలు, డిఎల్‌డిఓలకు,19వ తేదీ మండల స్థాయిలో గ్రామ,వార్డు సచివాలయ సిబ్బందికి ఈ అంశంపై శిక్షణ నిర్వహించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. అలాగే ఏపిపిఎస్‌సి ఆధ్వర్యంలో నిర్వహించనున్న గ్రూప్–2పరీక్షలు, ఇంటర్ పరీక్షల కోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పరీక్షలకు సంబంధించి సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు వస్తే వెంటనే ఖండించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ బి నవ్య,అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, సిపిఓ హిమ ప్రభాకర్ రాజు,ఆర్ఐఓ గురువయ్యశెట్టి తదితరులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్,అధికారులు

# చిన్నా కుటుంబానికి అండగా ఉంటాం

- టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు
- ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో సంస్మరణ సభ
- హాజరైన జర్నలిస్టులు, ఇతర పార్టీల నేతలు
- ఘనంగా నివాళులు అర్పించిన జర్నలిస్టులు, నేతలు



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**కర్నూలు, మేజర్ న్యూస్ :** వీడియో జర్నలిస్ట్ కెమెరామెన్ చిన్న కుటుంబానికి అండగా ఉంటామని టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి, కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు హామీ ఇచ్చారు. ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన చిన్నాకు గురువారం ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఏపీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ సమావేశ మందిరం నందు సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సభకు ఐజేయూ నాయకులు కే కొండప్ప అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా తిక్కారెడ్డి మాట్లాడుతూ వీడియో జర్నలిస్ట్ గా పనిచేసిన తీరు అభినందనీయమన్నారు. కంపెనీ ఏ నిర్ణయం చెప్పినా ఆ నిర్ణయం ప్రకారం పగలనక, రాత్రనక కష్టపడేవారన్నారు. తమ పార్టీ అధినేత చంద్రబాబు ప్రజాగళం భాగంగా జిల్లాకు వచ్చినప్పుడు గానీ, యువనేత నారా లోకేష్ చేపట్టిన యువ గలం పాదయాత్రలో గాని చిన్న చేసిన పనితీరు అందరికీ ఆదర్శనీయమన్నారు. 43 రోజులపాటు నారా లోకేష్ చేపట్టిన పాదయాత్రలో పగలు, రాత్రి కవరేజ్ చేశాడని, ఒంటి చేత్తో లైవ్ కవరేజ్ ఇచ్చిన ఘనత కూడా చిన్నాకే దక్కుతుందన్నారు. అయితే విధి ఆడిన వింత నాటకంలో అతి చిన్న వయసులోనే గుండెపోటుతో మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. పార్టీ కార్యక్రమంలో నిత్యం నవ్వుతూ.. అందరి నవ్విస్తూ సంతోషంగా ఉండే చిన్న తిరిగిరాని లోకాలకు వెళ్లారంటే నమ్మబుద్ధి కావడం లేదన్నారు. కరోనా వ్యాక్సిన్ వల్ల చాలామందికి గుండె సంబంధిత వ్యాధులు వస్తున్నాయని, ప్రతి ఒక్కరు ఆరోగ్యం విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వైద్య పరంగా ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తమకు ఫోన్ చేసే జర్నలిస్టులకు మెరుగైన వైద్యం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. కనుక జర్నలిస్టులు ఆరోగ్యం విషయంలో ఎప్పటికీ అశ్రద్ధ చేయొద్దని సూచించారు. చిన్న మన మధ్య లేరని, ఇక ఎప్పటికీ తీసుకురాలేమని చెప్పారు. కుటుంబ సభ్యులు కూడా గుండె ధైర్యంతో జీవించాలని సూచించారు. చెప్పిన ఒక పిలుపుతో జిల్లా టిడిపి ఎమ్మెల్యేలు, నేతలు స్పందించి చిన్న కుటుంబానికి అండగా నిలిచినందుకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తరపున అందరం కలిసి చిన్న కుటుంబానికి రూ.6 లక్షల మేర ఇస్తున్నట్టు ఆయన ప్రకటించారు. అలాగే ఇద్దరు పిల్లలకు ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ అధికారులతో మాట్లాడి అక్కడే చేర్పించేందుకు కృషి చేస్తామన్నారు. అలాగే వారికి ఉండడానికి ఇల్లు కూడా శాంక్షన్ చేయిస్తామన్నారు. భార్యకు ఏదో ఒక విభాగంలో ప్రభుత్వ ఉద్యోగం వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు. అనంతరం చిన్నా కుటుంబానికి రూ.50వేల నగదు అందజేశారు. మిగిలిన మొత్తాన్ని పిల్లల పేరు మీద ఫిక్స్డ్ డిపాజిట్ చేస్తామని చెప్పారు. ఏపీయూడబ్ల్యూజే తరపున రూ.50 వేలు, రాయలసీమ జర్నలిస్టు వెల్ఫేర్ సొసైటీ తరపున రూ.5 వేలు, సీవీఆర్ ఛానల్ సిబ్బంది తరపున రూ.5 వేలు చిన్న కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నాగేశ్వరరావు యాదవ్, కేవీ సుబ్బారెడ్డి విద్యాసంస్థల అధినేత కేవీ సుబ్బారెడ్డి, మాజీమంత్రి కేఈ ప్రభాకర్ తనయుడు కేఈ రుద్రఫని గౌడ్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పెరుగు పురుషోత్తం రెడ్డి, ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ముంతాజ్ బేగం, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ ధరూర్ జేమ్స్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు సత్రం రామకృష్ణుడు తదితరులు పాల్గొన్నారు



మాట్లాడుతున్న టీడీపీ ఇంఛార్జీ తిక్కారెడ్డి,సభలో టీడీపీ నాయకులు

## పేదల ఇళ్ళ పట్టాలను లాక్కున్న

# సంస్కృతి కాదు మాది

## – మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి



జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వాలు మారినా పేదల పక్షం నిలవాలని అధికారం శాశ్వతం కాదని ప్రభుత్వాలు మారిన వెంటనే పేదల ఇళ్ళ పట్టాలను లాక్కోవడం సంస్కృతి తమది కాదని కూటమి ప్రభుత్వం కొత్త సంస్కృతికి తెరలేపుతున్నదని వైయస్సార్ సీపీ నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి పేర్కొన్నారు. గురువారం ఆయన నంద్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి, జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్‌తో కలిసి నంద్యాల మండలం కానాల గ్రామంలో అర్హులైన పేదలకు ఇచ్చిన ఇళ్ళ స్థలాలను అధికారంలోక ఉన్న కూటమి ప్రభుత్వం స్థానిక నేతలు లాక్కోవడానికి ప్రయత్నిస్తూ భయాందోళనలకు గురిచేస్తున్నారని వారికి న్యాయం చేయాలని కోరుతూ విష్ణుచరణ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా శిల్పా రవి మాట్లాడుతూ నాటి ప్రభుత్వాలు అర్హులైన పేదలకు 1986 సంవత్సరంలో ప్రస్తుత మంత్రిగా ఉన్న ఫరూక్ నాడు ఎమ్మెల్యేగా ఉన్నారని వారి హయాంలో పేదలకు ఇళ్ళ పట్టాలను పంపిణీ చేశారని తెలిపారు. కానాల గ్రామంలో అనేక మంది అర్హులైన పేదలు గూడులేక ఇబ్బంది పడుతున్న పరిస్థితులలో ప్రభుత్వ భూములు లేని సందర్భంలో స్థానిక రైతులను ఒప్పించి ప్రభుత్వం ద్వారా భూములను సేకరించి అర్హులైన వారికి ఇళ్ళ పట్టాలను అందజేశామని తెలిపారు. కానాల ప్రాంతంలో స్థలాలకు అధిక డిమాండ్ ఉన్న కారణంగా స్థానిక కూటమి నాయకులకు ఈ స్థలాలపై కన్ను వేశారన్నారు. గూడులేని ప్రతి పేదవానికి సొంతింటి కలను సాకారం చేయాలన్న సత్సంకల్పంతో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అర్హులైన వారికి జగనన్న కాలనీలను ఏర్పాటు చేసి ఇళ్ళ స్థలాలను పంపిణీ చేశారని అన్నారు. పార్టీలకు కులాలకు రాజకీయాలకు అతీతంగా వైయస్సార్ సీపీ ప్రభుత్వంలో పేదలకు ఇళ్ళ పట్టాలను అందించామని వారికి అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకోమని పేదల పక్షాన నిలబడతామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఉన్నత అధికారులు పేదల పక్షాన నిలిచి న్యాయం చేయాలని కోరారు. ఇళ్ళ స్థలాలు కొరతగా ఉన్న కారణంగా నాడు లాటరీ విధానంలో ఇళ్ళ స్థలాలను పంపిణీ చేయడం జరిగిందని చెప్పారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు దాల్‌మిల్ అమీర్, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ విజయశేఖర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు బసవేశ్వరరెడ్డి, జగదీశ్వరరెడ్డి, దేశం సుధాకర్‌రెడ్డి, కానాల వైయస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

## మహానందీశ్వరుడి హుండీ ఆదాయం రూ.59.87 లక్షలు

**మహానంది, మేజర్‌న్యూస్ :** ప్రముఖ పుణ్య క్షేత్రమైన మహానందిలో ఉభయ దేవాలయముల హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో నిర్వహించారు. గురువారం ఆలయంలోని అభిషేక మండపంలో నిర్వహించిన ఈ లెక్కింపులో దేవాలయంలలోని హుండీల ద్వారా రూ.58,56,681 రాగా, అన్న ప్రసాదం హుండీ ద్వారా రూ.99,110, గో సంరక్షణ హుండీ ద్వారా రూ.31,317 కలిపి మొత్తంగా రూ.59,87,108 ఆదాయం లభించిందని ఈవో తెలిపారు. ఈ మొత్తం 68 రోజుల్లో సమకూరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల డివిజన్ ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ హరిచంద్రారెడ్డి, ఏఈవో మధు, పర్యవేక్షకులు శశిధర్‌రెడ్డి, సిబ్బంది, బాలాజీ సేవా ట్రస్టు, తిరుమల సేవా సమితి, బ్రమరాంభికా సేవా సమితి సేవకులు పాల్గొన్నారు.



హుండీ లెక్కింపు నిర్వహిస్తున్న దృశ్యం